తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
08-09-2026
మంగళవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 211
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

# శాసనసభ తొలి రోజే రణరంగం!

## ప్రధాన ద్వారం వద్ద భీకర ఉద్రిక్తత





- నల్ల దుస్తులు ధరించి వస్తున్న విపక్ష నేతలను అడ్డగింత
- బలవంతపు అరెస్టులు..
- తోపులాటలో కిందపడిపోయిన మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి
- కేటీఆర్ ముఖం, చేతికి తీవ్ర గాయాలు
- హరీశ్‌రావు, లక్ష్మారెడ్డిని ఎక్కడికి తరలిస్తున్నారో సమాచారం ఇవ్వకుండా తీసుకెళ్లిన పోలీసులు
- సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి లాఠీలతో నెట్టివేత
- అసెంబ్లీ గేటు వద్దే కన్నీటి పర్యమైన నర్సాపూర్ ఎమ్మెల్యే

2

తెలంగాణ శాసనసభ వర్షా కాల సమావేశాల ప్రారంభ రోజే అసెంబ్లీ ప్రధాన ద్వారం పరిసరాలు యుద్ధ రంగాన్ని తలపించాయి. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలన, అమలుకాని ఆరు గ్యారంటీలు, నిరుద్యోగులు, రైతాంగ మోసాలపై నిరసన వ్యక్తం చేస్తూ గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుంచి శాంతియుతంగా నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి పాదయాత్రగా వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అత్యంత దురుసుగా అడ్డుకున్నారు. అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద మోహరించిన వందలాది మంది పోలీసులు నల్ల టీషర్టులు వేసుకున్న సభ్యులను లోనికి అనుమతించబోమని అడ్డుకోవడంతో ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సభా హక్కులను కాలరాస్తూ, ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు వస్తున్న సభ్యులను అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని నిలదీసిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు నిరసనగా తన టీషర్టును సైతం అక్కడికక్కడే తొలగించి సభలోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. అయినప్పటికీ పోలీసులు సభ్యులను నెట్టివేయడంతో తోపులాట జరిగి అసెంబ్లీ పరిసరాలు నినాదాలతో దద్దరిల్లాయి. తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్

# ట్రాన్స్‌కోలో మాజీల మాయ!



- 'చిన్న సారు' వెనుక ఇద్దరు మాస్టర్ మైండ్లు
- ఫీజిబిలిటీల మంజూరు వెనుక పరోక్షంగా చక్రం తిప్పుతున్న ఆ ఇద్దరు
- ఒకరు గతపాలకవర్గంలో డైరెక్టర్.. ఇంకొకరు రిటైర్డ్ అయిన ఎస్ఈ
- చిన్న బాస్ కనుసన్నల్లో నిర్ణయాలు..
- 132 కేవీ, 220 కేవీ, 400 కేవీ హై టెన్షన్ ఈహెచ్‌టీ లోడ్ ఫీజబిలిటీ అనుమతుల్లో భారీ గోల్‌మాల్
- సిస్టమ్ అనాలసిస్ అండ్ డిజైనింగ్ సాంకేతిక నిబంధనలను బేఖాతరు చేస్తూ అడ్డగోలు కేటాయింపులు

తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ప్రసార సంస్థలో అధికార యంత్రాంగం కంటే తెరవెనుక ఉన్న అదృశ్య శక్తుల పెత్తనమే మితిమీరిపోతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంస్థలో నిర్ణయాలు అధికారికంగా పాలకవర్గం తీసుకుంటోందా లేక బయటి శక్తులు నడిపిస్తున్నాయా అన్న అనుమానాలు విద్యుత్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. సంస్థలో చక్రం తిప్పుతున్న 'చిన్న సారు'కు పూర్తిస్థాయిలో వ్యూహరచన చేస్తూ, ట్రాన్స్‌కోను రాజకీయ శక్తుల కబంధ హస్తాల్లోకి నెడుతున్న ఇద్దరు మాజీ అధికారుల వ్యవహారశైలి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన అనుభవం, వ్యవస్థ లొసుగులపై ఉన్న పూర్తి పట్టును ఆసరాగా చేసుకుని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రస్తుత తరుణంలోనూ వారే పరోక్షంగా ట్రాన్స్‌కో పరిపాలనను శాసిస్తుండటం సంస్థను నవ్వులపాలు చేస్తోంది.

మిగతా 2వ పేజీలో..



# స్పీకర్‌పై దూషణలు తగవు

- ఇది సభా గౌరవానికి సంబంధించిన విషయం
- బీఆర్ఎస్ క్షమాపణ చెప్పి ఆ సభ్యుడితో రాజీనామా చేయించాలి
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్టుగా భావిస్తున్న వ్యాఖ్యలు శాసనసభ వేదికగా తీవ్ర దుమారాన్ని రాజేశాయి. స్పీకర్ ప్రసాద్ కూడా తీవ్ర మనస్తాపంతో కన్నీళ్లు పెట్టుకోవడం సభను కుదిపివేసింది.

# ఫీజు బకాయిలు

## చెల్లించేదాకా పోరు ఆగదు

- గోల్కొండ పిఎస్ నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు హెచ్చరిక
- మహా ధర్నాకు అనుమతి నిరాకరించినందుకే అసెంబ్లీ ముట్టడి

2





2

# గణేశ్ ఉత్సవాలకు పటిష్ట భద్రతా చర్యలు

- మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు అప్రమత్తం
- 14 నుంచి ఉత్సవాలు.. 25న నిమజ్జనం

# స్పీకర్‌పై అనుచితంగా మాట్లాడడం తగదు

- ఎమ్మెల్సీ తాతా మధుపై మంత్రి పొంగులేటి ఆగ్రహం



2

# నీటి కష్టాలకు కేసీఆర్ వైఫల్యాలే కారణం

- రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినా అసంపూర్తిగానే నీటి ప్రాజెక్టులు
- పాలమూరు–రంగారెడ్డి 90 శాతం పనులు పూర్తయ్యాయనడం అబద్ధం

2



## మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసన..



3

# స్పీకర్‌పై దూషణలు తగవు

**హైదరాబాద్, ప్రజాతంత్ర, సెప్టెంబర్ 7 :**

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్టుగా భావిస్తున్న వ్యాఖ్యలు శాసనసభ వేదికగా తీవ్ర దుమారాన్ని రాజేశాయి. మంత్రి సీతక్క అసెంబ్లీలోనే భావోద్వేగానికి గురై కంటతడి పెట్టగా, స్పీకర్ ప్రసాద్ కూడా తీవ్ర మనస్తాపంతో కన్నీళ్లు పెట్టుకోవడం సభను కుదిపివేసింది. ఈ వ్యాఖ్యలను ముఖ్యమంత్రి, మంత్రి సీతక్క తదితరులు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డిలు ఖండించారు. స్పీకర్ పదవి ఒక అత్యున్నత స్థానం.. సభాపతిని గౌరవించడం మన సంప్రదాయం.. అలాంటి స్పీకర్‌పై సభ్య సమాజం తల వంచుకునేలా కొంతమంది మాట్లాడారు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సభకు జరిగిన అవమానంగా భావించి సభ్యులు దీనిపై చర్చ పెట్టారన్నారు. సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సభలో ముఖ్యమంత్రి అయినా, శాసనసభ్యుడు అయినా స్పీకర్‌కు సమానమేనని, అలాంటి స్పీకర్ మనసు గాయపడేలా బీఅరఎస్ వ్యవహరించిందని, ఇది వ్యక్తిగా గడ్డం ప్రసాద్ కుమార్‌కు జరిగిన ఘటన కాదు.. ఇది సభ గౌరవానికి సంబంధించిన విషయం అని అన్నారు. తెలంగాణకు ఇది ఒక చీకటి రోజు.. ఇంత అనుచిత భాషతో దూషించడం క్షమించరాని నేరం అని అన్నారు. సభాపతిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడారని, ఇది కేవలం దళితులకు జరిగిన అవమానం కాదు.. ఇది అందరికీ జరిగిన అవమానం అని పేర్కొన్నారు. తెలంగాణ వస్తే దళితుడిని సీఎం చేస్తానని, దళితులకు మూడెకరాలు ఇస్తానని, దళిత బంధు ఇస్తామని నమ్మించి దళిత ఉప ముఖ్యమంత్రిని భర్తరఫ్ చేశారు.. నేరెళ్లలో ఇసుక లారీలను అడ్డుకున్న దళితులను లారీలతో తొక్కించి చంపారు.. ఒక దళితుడిని కాంగ్రెస్ సీఎల్పీ నాయకుడిని చేస్తే పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించి ప్రతిపక్ష హోదా నుంచి తొలగించారు అని బీఆర్ఎస్ హయాంనాటి ఘటనలను సీఎం గుర్తు చేశారు. బీఆర్ఎస్‌ది దళిత వ్యతిరేక ఆలోచన.. దళిత వ్యతిరేక వైఖరి అని అన్నారు. సభాపతి తల్లిని అవమానించేలా మాట్లాడటం ఇది అందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నానంటూ ఈ వ్యాఖ్యలను మనందరం ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించాలని కోరారు. ప్రభుత్వం సంయమనం పాటిస్తే అది చేతకానితనం అనుకుంటున్నారంటూ అదిరించి, బెదిరించి వ్యవస్థలను లొంగదీసుకుంటామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ క్షమాపణ చెప్పాలని సభా నాయకుడిగా డిమాండ్ చేస్తున్నానన్నారు. ఆ సభ్యుడితో రాజీనామా చేయించాలని కూడా డిమాండ్ చేస్తున్నానన్నారు. అలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడి సభ్యత్వం బర్తరఫ్ చేయాలని కోరుతున్నానన్నారు.

# గణేశ్ ఉత్సవాలకు పటిష్ట భద్రతా చర్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు 7 :**

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర భద్రతా చర్యలు చేపట్టాలని డీజీపీ సీవీ ఆనంద్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఉత్సవాల ఏర్పాట్లపై సోమవారం డీజీపీ కార్యాలయం నుంచి రాష్ట్రంలోని ఎస్ఐలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబరు 14న ప్రారంభమయ్యే ఉత్సవాలు.. 25న గణేశ్ విగ్రహాల నిమజ్జనంతో ముగియనున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. గణేశ్ మండపాల వివరాలను సేకరించి పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి తెచ్చినట్లు డీజీపీ తెలిపారు. మండపం ఉన్న ప్రదేశం, నిర్వాహకులు, కమిటీ సభ్యులు, నిమజ్జనానికి వినియోగించే వాహనాల వివరాలను అందులో నమోదు చేయాలి. ఎస్‌హెచ్‌వోలకు ప్రత్యేక లాగిన్‌లు ఇచ్చినందున మండపాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. సీపీలు, డీసీపీలు, ఎస్పీలు మండపాలను సందర్శించి పాయింట్ బుక్స్‌లో పరిశీలన వివరాలు నమోదు చేయాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్తు, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీ ఆదేశించారు. విద్యుత్తు, అగ్నిమాపక తదితర శాఖలతో సమన్వయం చేసుకోవాలి. మండపాల వద్ద నిర్వాహకులు స్వచ్ఛంద కార్యకర్తలను ఏర్పాటు చేసుకునేలా చూడడంతోపాటు సీసీ కెమెరాలు, క్యూల నిర్వహణకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గణేష్ నిమజ్జనానికి సంబంధించి మార్గాలు, రహదారులు, వంతెనలను ముందుగానే గుర్తించి వాటి సామర్థ్యాన్ని పరిశీలించాలని డీజీపీ సూచించారు. నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయాలి. భద్రతా చర్యల్లో భాగంగా బాంబు డిస్పోజల్ బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను అవసరమైన చోట వినియోగించాలని ఆదేశించారు.

# స్పీకర్‌పై అనుచితంగా మాట్లాడడం తగదు

**హైదరాబాద్, సెప్టెంబర్ 7 :**

శాసనసభ స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పదవి ఏ ఒక్క పార్టీకి, వ్యక్తికి సంబంధించినది కాదని.. అది శాసనసభ గౌరవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక అని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. స్పీకర్‌ను అవమానించడం అంటే శాసనసభను, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమే అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. రాజకీయ విభేదాలు సహజమే అయినా వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలకు ప్రజాప్రతినిధులు దూరంగా ఉండాలని సూచించారు. మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. స్పీకర్‌పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన తాత మధుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్సీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.

# నీటి కష్టాలకు కేసీఆర్ వైఫల్యాలే కారణం

**హైదరాబాద్, సెప్టెంబర్ 7:**

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న నీటి సమస్యకు ఒకవైపు ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్న ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు కారణమైతే మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి రంగంలో చోటుచేసుకున్న వైఫల్యాలే ప్రధాన కారణమని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శాసనసభ లాబీల్లో సోమవారం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్‌లో ఆయన మాట్లాడుతూ ప్రకృతి సృష్టించిన ప్రతికూల పరిస్థితులకు గత ప్రభుత్వ అసమర్థ సాగునీటి విధానాలు తోడవడంతోనే రాష్ట్రంలో నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చిందన్నారు. తెలంగాణ రైతులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఇద్దరే కారణం.. ఒకరు మిస్టర్ ఎల్‌నినో, మరొకరు మిస్టర్ కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి రంగంపై సుమారు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పుకున్నప్పటికీ రాష్ట్ర ఆవిర్భావ సమయానికి పెండింగ్‌లో ఉన్న ప్రధాన ప్రాజెక్టులలో ఒక్కదానినీ పూర్తి చేయలేకపోయారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా, ఎస్ఎల్‌బీసీ సొరంగం వంటి కీలక ప్రాజెక్టులు భారీగా నిధులు వెచ్చించినప్పటికీ అసంపూర్తిగానే మిగిలాయన్నారు. సాగునీటి ప్రయోజనాలకు అనుగుణంగా ఫలితాలు సాధించకుండా ఆర్ఈసీ, పీఎఫ్‌సీ వంటి సంస్థల నుంచి అధిక వడ్డీలకు భారీ రుణాలు తీసుకున్నారని, ఆ అనాలోచిత అప్పుల భారాన్ని చివరకు ప్రజలే మోయాల్సి వస్తోందని అన్నారు.

**పాలమూరు–రంగారెడ్డిపై బీఆర్ఎస్‌వి తప్పుడు ప్రచారాలు**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రచారాన్ని మంత్రి ఉత్తమ్ తీవ్రంగా తప్పుబట్టారు. సుమారు రూ.27,500 కోట్లు ఖర్చు చేసినప్పటికీ పొలాలకు నీటిని చేర్చే డిస్ట్రిబ్యూటరీ కాలువల వ్యవస్థను నిర్మించలేదని తెలిపారు. కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా నామమాత్రంగానే జరిగిందని, అటువంటిది ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశామని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనన్నారు. నీటి వనరును జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల అంతర్రాష్ట్ర సమస్యలు కొని తెచ్చుకున్నారని తెలిపారు.

# శాసనసభ తొలి రోజే రణరంగం!

- మహిళా ఎమ్మెల్యేలపై దుశ్శాసన పర్వానికి తెరలేపారంటూ సబిత తీవ్ర ఆగ్రహం
- అమానుష దాడి వెనుక సీఎం రేవంత్ రెడ్డే ఉన్నారన్న కేటీఆర్ ఆరోపణ
- స్పృహ తప్పి కిందపడితే కాళ్లు, ప్యాంటు పట్టి లాగారన్న ఎమ్మెల్సీ తాతా మధు
- తొలిరోజే పోలీసులు, విపక్షాల మధ్య అట్టుడికిన వాతావరణం








**కేటీఆర్‌కు గాయాలు.. హరీశ్ రావు అరెస్ట్**

పోలీసులు ప్రదర్శించిన మితిమీరిన అత్యుత్సాహం, తోపులాట కారణంగా మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, జి.జగదీశ్‌రెడ్డిలు రోడ్డుపై కిందపడిపోయారు. కిందపడిన నేతలను సహచర సభ్యులు అతికష్టమ్మీద పైకి లేపారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పోలీసులు బలవంతంగా లాక్కెళ్లడంతో ఆయన ముఖం, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి సైతం గాయాలు కాగా వారికి అక్కడే ప్రాథమిక చికిత్స అందించాల్సి వచ్చింది. తీవ్ర ఉద్రిక్తతల నడుమ బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావుతో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలను పోలీసులు బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి, ఎక్కడికి తరలిస్తున్నారో కుటుంబ సభ్యులకు గానీ పార్టీ నేతలకు గానీ సమాచారం ఇవ్వకుండా గుర్తుతెలియని ప్రాంతానికి తరలించడం తీవ్ర కలకలం రేపింది. ప్రజా సమస్యలపై సభలో ప్రభుత్వాన్ని ఎండగడతారన్న భయంతోనే రేవంత్ సర్కార్ ఇలాంటి భౌతిక దాడులకు దిగిందని గులాబీ నేతలు మండిపడ్డారు.

**నర్సాపూర్ ఎమ్మెల్యే చీర లాగిన పోలీసులు.. సునీత కన్నీటి పర్యంతం**

అసెంబ్లీ ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు యావత్ ప్రజాస్వామిక సమాజం తలదించుకునేలా మారింది. నర్సాపూర్ ఎమ్మెల్యే వి. సునీతా లక్ష్మారెడ్డిని అడ్డుకునే క్రమంలో పోలీసులు అత్యంత దారుణంగా ప్రవర్తించి, ఆమె చీర పట్టుకుని లాగడమే కాకుండా ఇనుప కంచె గ్రిల్స్ వైపు నెట్టివేశారు. ఈ పెనుగులాటలో తీవ్ర పరాభవానికి గురైన సునీతా లక్ష్మారెడ్డి అసెంబ్లీ ఎంట్రన్స్ వద్దే కన్నీటి పర్యంతమయ్యారు. ఒక మహిళా శాసనసభ్యురాలినని కూడా చూడకుండా నడిరోడ్డుపై నా చీర లాగి అమానుషంగా ప్రవర్తించారు. మహిళలకు ఇంతటి ఘోర అవమానం జరగడం గతంలో ఎన్నడూ చూడలేదు అని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులైన మహిళలకే రక్షణ లేకపోతే రాష్ట్రంలో సామాన్య ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భరోసా ఎక్కడుందని ప్రశ్నించారు.

**శాసనసభనా.. దుశ్శాసన సభనా?: కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆగ్రహం**

పోలీసుల తీరును మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. సునీతా లక్ష్మారెడ్డిని ఇనుప గ్రిల్స్‌పై పడేసేలా తోసివేసి, చీర లాగి కంటతడి పెట్టించారని, ఈ దౌర్జన్యం వెనుక స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని సంచలన ఆరోపణ చేశారు. ఇది శాసనసభ కాదని, సాక్షాత్తు కౌరవ సభలా.. దుశ్శాసన సభలా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మా చీరలు లాగి, మెడలు పట్టి గెంటేయమని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు ఆదేశాలు ఇచ్చారా? అని ధ్వజమెత్తారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ నల్ల దుస్తులు ధరించి అదానీ చిత్రాలతో పార్లమెంట్‌కు వెళ్తే ప్రజాస్వామ్యం అని కీర్తించే కాంగ్రెస్.. తెలంగాణలో నల్ల చొక్కాలతో వస్తే పోలీసులను ప్రయోగించి దాడులు చేయిస్తోందని, సీఎం రేవంత్ మహిళా లోకానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఆత్మరక్షణ కోసమే మాట్లాడాను..: ఎమ్మెల్సీ తాతా మధు**

అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనపై ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ తాతా మధు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి ప్రజా సమస్యలపై గళమెత్తేందుకు అసెంబ్లీకి వస్తే.. గేటు వద్ద జరిగిన దాడిలో కిందపడి సొమ్మసిల్లాను. ఆ స్థితిలో కొందరు దుండగులైన పోలీసులు నా ప్యాంటు, కాళ్లు పట్టుకుని లాగుతుంటే నన్ను నేను రక్షించుకోవడం కోసమే ఆవేశంలో మాట్లాడాను. నన్ను హత్య చేసేందుకు యత్నించిన పోలీసులను ఉద్దేశించి అన్న మాటలను కాంగ్రెస్ నేతలు ఉద్దేశపూర్వకంగా స్పీకర్‌కు ఆపాదిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు అని వివరణ ఇచ్చారు. సభాపతిపై తనకు అపారమైన గౌరవం ఉందని, ఆ మాటలు స్పీకర్‌ను ఉద్దేశించినట్లు భావిస్తే బేషరతుగా వెనక్కి తీసుకుంటూ విచారం వ్యక్తం చేస్తున్నానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే తనపై కాంగ్రెస్ నేతలు బురదజల్లుతున్నారని ఆరోపించారు.

# ట్రాన్స్‌కోలో మాజీల మాయ!

- డేటా సెంటర్ల విద్యుత్ ఫిసిబిలిటీ పేరిట భారీ ముడుపుల దందా
- మొదట కొర్రీలు వేసి రిజెక్ట్ చేయడం..
- మాజీల మధ్యవర్తిత్వంతో అదే దరఖాస్తులకు చకచకా మోక్షం
- గత రెండేళ్ల ఫీజిబిలిటీ దరఖాస్తులను పరిశీలిస్తే బట్టబయలు కానున్న అక్రమాలు

**ఫీజిబిలిటీ ప్రక్రియను అడ్డం పెట్టుకుని అడ్డగోలు దందా**

ట్రాన్స్‌కో నిబంధనల ప్రకారం పరిశ్రమలు, భారీ ప్రాజెక్టులకు ఇచ్చే ఫీజిబిలిటీ అనేది ఒక సాధారణ పరిపాలనా అనుమతి మాత్రమే కాదు; అది అత్యంత సంక్లిష్టమైన సాంకేతిక ప్రక్రియ. 132 కేవీ, 220 కేవీ, 400 కేవీ నెట్‌వర్క్‌ల పరిధిలో కొత్తగా ఎక్స్‌ట్రా హై టెన్షన్ లోడ్ కోసం దరఖాస్తు వచ్చినప్పుడు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, సిస్టమ్ అనాలసిస్ అండ్ డిజైనింగ్ పద్ధతిలో గ్రిడ్ స్థిరత్వాన్ని అంచనా వేయాల్సి ఉంటుంది. ఆ ప్రాంతంలోని సబ్‌స్టేషన్ ప్రస్తుత సామర్థ్యం, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల లోడ్, ట్రాన్స్‌మిషన్ లైన్ల మోసే శక్తి, భవిష్యత్ లోడ్ పెరుగుదల, కొత్త లైన్లకు అయ్యే వ్యయ ప్రణాళికలను క్షుణ్ణంగా లెక్కగట్టాలి. కానీ, ఈ సాంకేతిక నిబంధనలన్నింటినీ అటకెక్కించి, ఆ ఇద్దరు మాజీ అధికారుల కనుసన్నల్లోనే దరఖాస్తులకు నిబంధనలకు విరుద్ధంగా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**'చిన్న బాస్'కు అన్నీ తానై**

ట్రాన్స్‌కోలో కీలక వ్యవహారాలను నడిపిస్తున్న చిన్న బాస్‌కు పరిపాలనా వ్యూహాలు అందిస్తున్న వారిలో గత పాలకవర్గంలో డైరెక్టర్‌గా పనిచేసిన ఓ సీనియర్ మాజీ అధికారి ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. గతంలో సంస్థలోని అత్యంత కీలకమైన విభాగాలను ఏళ్ల తరబడి శాసించిన ఈ మాజీ డైరెక్టర్‌కు ట్రాన్స్‌కో నరనరాల్లోని లొసుగులు, నిబంధనలను ఎలా మార్చవచ్చో కొట్టినపిండి. పదవీ కాలం ముగిసినప్పటికీ, ప్రస్తుత పాలకుల వద్ద 'అనధికార సలహాదారు' అవతారమెత్తి తెరవెనుక ఉండి ఫైళ్లను నడిపిస్తున్నారు. సంస్థ ప్రయోజనాలను గాలికొదిలేసి, నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు వెలువడేలా చేయడంలో ఈ మాజీ డైరెక్టరే ప్రధాన సూత్రధారి అని విశ్వసనీయ సమాచారం.

**రిటైర్డ్ ఎస్ఈ సాంకేతిక మాయాజాలం..**

ఈ మాజీ డైరెక్టర్‌కు తోడుగా సాంకేతిక అంశాల్లో ఆరితేరిన ఒక రిటైర్డ్ ఎస్ఈ జతకట్టడంతో వీరి 'మాస్టర్ మైండ్' దందా మరింత జోరందుకుంది. సర్వీసులో ఉన్న కాలంలోనే వివాదాస్పద సమస్యలకు సైతం క్షణాల్లో ఫైళ్ల రూపంలో మంత్రం వేసి మార్గం చూపే అధికారిగా ఈయనకు పేరుంది. అవసరం లేని చోట సైతం నిధులు విడుదల చేయించి అభివృద్ధి పనుల పేరిట అంచనాలు పెంచడంలో ఈయన సిద్ధహస్తుడు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డేటా సెంటర్ల ఏర్పాటుకు భారీ రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తుండటంతో పెద్ద ఎత్తున పరిశ్రమల నుంచి విద్యుత్ లోడ్ దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఈ అవకాశాన్ని సొమ్ము చేసుకునేందుకు ఆ ఇద్దరు అధికారులు తెరవెనుక చక్రం తిప్పుతూ, తమ ఆలోచనలకు అనుగుణంగా ప్రవర్తించే బడా సంస్థల దరఖాస్తులకే ఆగమేఘాల మీద ప్రాథమిక ఫీజిబిలిటీలు ఇప్పించేలా పైరవీలు నడుపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**రెండేళ్ల దరఖాస్తులపై దర్యాప్తు చేస్తే అసలు బండారం బట్టబయలు**

గత రెండేళ్ల కాలంలో టీజీ ట్రాన్స్‌కోకు వచ్చిన ఈహెచ్‌టీ ఫీజిబిలిటీ దరఖాస్తుల రికార్డులను నిష్పాక్షికంగా పరిశీలిస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూసే అవకాశముంది. నిబంధనల ప్రకారం అర్హత ఉన్నప్పటికీ, మొదట ఏదో ఒక సాంకేతిక కారణం చూపి ఆ దరఖాస్తులను తిరస్కరించడం లేదా పెండింగ్‌లో పెట్టడం ఈ ముఠాకు అలవాటుగా మారింది. ఆ తర్వాత సదరు పరిశ్రమల ప్రతినిధులు ఆ మాజీ డైరెక్టర్, రిటైర్డ్ ఎస్ఈ ద్వయాన్ని ఆశ్రయించి 'సయోధ్య' కుదుర్చుకోగానే, అవే రిజెక్టెడ్ దరఖాస్తులకు సకల అనుమతులు లభిస్తుండటం విద్యుత్ సౌధ వర్గాల్లో బహిరంగ రహస్యంగా మారింది. ఒకే దరఖాస్తుపై అధికారులు మొదట వ్యతిరేకంగా నోట్ ఫైల్ రాసి, ఆ తర్వాత ఉన్నపళంగా ఆమోదం తెలపడం వెనుక ఎంతటి పెద్ద లావాదేవీలు జరిగాయో అర్థం చేసుకోవచ్చు.

**వాస్తవాలను కప్పిపుచ్చుతున్న అధికారులు..**

రాష్ట్రంలో రికార్డు స్థాయి విద్యుత్ డిమాండ్ నమోదవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ట్రాన్స్‌కో తీరు మరిన్ని ప్రమాదకర పరిణామాలకు దారితీసేలా ఉంది. 2026 మార్చి నాటికి రాష్ట్ర విద్యుత్ గరిష్ఠ డిమాండ్ ఏకంగా 18,139 మెగావాట్లకు చేరుకుంది. టీజీ విద్యుత్ నియంత్రణ మండలి అంచనాల ప్రకారం 202526 పీక్ లోడ్ 18,600 మెగావాట్లు కాగా, 202627 నాటికి అది 19,641 మెగావాట్లకు పెరగనుంది. ప్రస్తుత డిమాండ్‌కే గ్రిడ్ నిర్వహణ కత్తిమీద సాములా మారితే.. మరో 12 వేల మెగావాట్ల అదనపు లోడుకు ఫీజిబిలిటీ ఇచ్చే సత్తా ట్రాన్స్‌కోకు ఉందని చెబుతున్నప్పుడు,ఆ 12 వేల మెగావాట్ల బఫర్ సామర్థ్యం ఏయే సబ్ స్టేషన్లనుండి ఇవ్వొచ్చు?అందుకు కావాల్సిన లైన్లు ఎక్కడ అందుబాటులో ఉన్నాయి?అన్న స్పష్టమైన వివరాలను గోప్యంగా ఎందుకు ఉంచుతున్నారో యాజమాన్యం ప్రజలకు సమాధానం చెప్పాలి. కమీషన్ల కోసం వాస్తవాలను దాచిపెట్టి గ్రిడ్‌ను ప్రమాదంలోకి నెడుతున్న మాజీల పెత్తనానికి ప్రభుత్వం ఇప్పటికైనా అడ్డుకట్ట వేయాలని విద్యుత్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఫీజు బకాయిలు చెల్లించేదాకా పోరు ఆగదు

**హైదరాబాద్,, సెప్టెంబర్ 7 :**

పేద విద్యార్థులకు రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, బీజేవైఎం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. శాంతియుత ఆందోళనలపై పోలీసులు దాడి చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండించింది. అరెస్టులు, పోలీసు నిర్బంధాలకు ఎంతమాత్రం భయపడేది లేదని, రూ.15,000 కోట్ల ఫీజు బకాయిలు పూర్తిస్థాయిలో విడుదల చేసేదాకా తమ పోరాటం ఆగదని బీజేపీ స్పష్టం చేసింది. ఇందిరా పార్క్ వద్ద ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నా చేసుకోవడానికి పోలీసు యంత్రాంగం అనుమతి నిరాకరించడంతో బీజేపీ శ్రేణులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చాయి. ఆందోళనలో పాల్గొన్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుతోపాటు పలువురు కీలక నాయకులు, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా ఈడ్చివేసి అరెస్టు చేశారు. అరెస్టయి గోల్కొండ పోలీస్ స్టేషన్ నిర్బంధంలో ఉన్న రామచందర్ రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే అక్కడే మీడియాతో మాట్లాడారు. విద్యార్థుల హక్కుల కోసం ధర్నా చౌక్ వద్ద మహా ధర్నాకు అనుమతి నిరాకరించినందుకే ప్రజాస్వామ్య పద్ధతిలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చామని స్పష్టం చేశారు. పోలీసుల తోపులాట, లాఠీచార్జ్ వల్ల పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గాయపడ్డారని రామచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనలో పాల్గొన్న అమీర్‌పేట్ కార్పొరేటర్ సరళను నిర్బంధించే క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుల్సుంపుర పోలీస్ స్టేషన్ సమీపంలోని హాస్పిటల్ ఐసీయూలో అత్యవసర చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇటీవల ఎనిమిది లక్షల మంది విద్యార్థుల సంతకాలతో వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నిస్తే సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని, సీఎస్‌ను కలవడానికి వెళ్లినా అరెస్టు చేశారని ఆయన మండిపడ్డారు. అఫ్జల్‌గంజ్, గోషామహల్, కంచన్‌బాగ్ తదితర ప్రాంతాల్లో 600 మందికి పైగా కార్యకర్తలను అక్రమంగా నిర్బంధించారని తెలిపారు. గోల్కొండ పీఎస్‌లో తమతోపాటు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, మీడియా ఇన్‌చార్జి ఎన్.వి.సుభాష్ సహా 50 మంది నాయకులను ఉంచారని, ఫీజుల బకాయిలు విడుదల చేసే వరకు పోరాటం ఆగదని రామచందర్ తేల్చిచెప్పారు.

**సీఎం ఇంటి ముట్టడికి వెనుకాడం: బీజేవైఎం**

ప్రభుత్వ నిరంకుశ వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను, బీజేవైఎం కార్యకర్తలను ఏకం చేసి నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటినే ముట్టడిస్తామని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే హెచ్చరించారు. రాజ్యాంగబద్ధంగా లభించిన నిరసన హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు.

**'చోటా హిట్లర్' పాలన సాగుతోంది : ఎంపీ డీకే అరుణ**

రాష్ట్రంలో నిరంకుశ, నిర్బంధ పాలన సాగిస్తున్నారని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రామచందర్ రావును అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో 'చోటా హిట్లర్' పాలన కొనసాగుతోందని, ప్రజల సమస్యలపై గళమెత్తితే అణచివేయడమే లక్ష్యంగా రాజ్యాంగ విరుద్ధమైన పాలన సాగిస్తున్నారని విమర్శించారు. అక్రమ అరెస్టులకు బీజేపీ భయపడబోదన్నారు. ప్రభుత్వం వెంటనే రామచందర్ రావుతోపాటు ఇతర నాయకులను, విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే విద్యార్థుల పక్షాన బీజేపీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని అరుణ హెచ్చరించారు.

**ఇదేం ప్రజాస్వామ్యం రేవంత్ రెడ్డీ..: ఎంపీ డాక్టర్ లక్ష్మణ్**

40 లక్షల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, వివాదాస్పద 22ఏ నిషేధిత జాబితా నుంచి పేదల భూములను తొలగించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి నడుం బిగించిన తమ పార్టీ శ్రేణులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులతో ఉక్కుపాదం మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా పోరాడుతున్న రామచందర్ రావును అసెంబ్లీ వద్ద అక్రమ అరెస్టు, పలువురు రాష్ట్ర నాయకులు, బీజేవైఎం

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. తీవ్రంగా ఖండించిన సుధాకర్ రెడ్డి

**మునిపల్లి, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్):**




తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని కించపరిచేలా మాట్లాడటం సభా మర్యాదలకు విరుద్ధమని పేర్కొన్నారు. స్పీకర్ కుటుంబ సభ్యులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని కోరారు. సభా మర్యాదలను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని, బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కి చీదెళ్ళ గ్రామ భూ బాధితుడు ఫిర్యాదు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07 సిరి న్యూస్:**



సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన ప్రధాన వివరాలు

బాధితులు : లాల్ సాబ్ (78 సంవత్సరాల వృద్ధురాలు)

ప్రాంతం: పెన్ పహాడ్ మండలం, చీదెళ్ళ గ్రామం, సూర్యాపేట జిల్లా

**వివాదాస్పద భూమి:**

సర్వే నంబర్లు 519, 520 పరిధిలోని 16 ఎకరాల వారసత్వ భూమి (తండ్రి: షేక్ నాసర్, పూర్వీకులు: లాల్ సాబ్)

**సమస్య & విజ్ఞప్తి :**

పూర్వీకుల నుంచి వారసత్వంగా రావాల్సిన 16 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి వినతిపత్రం సమర్పించారు. భూమి రికార్డులను పరిశీలించి, అక్రమ రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, తన భూమిని తనకు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

# జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

- **కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల హామీల అమలు పై నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ**
- **అందజేసిన సూర్యాపేట జిల్లా బి. ఆర్.ఎస్ నాయకులు**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07 సిరి న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఎన్నికల హామీల అమలులో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఘటనకు సంబంధించిన

**ప్రధాన వివరాల కార్యక్రమం:**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై నిరసన తెలపడం మరియు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించడం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి మరియు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్య అతిథి మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ హాజరైన నాయకులకు మరియు ప్రజా ప్రతినిధులకు కార్యకర్త లకు ఈ కార్యక్రమం యొక్క దిశా నిర్దేశం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మరియు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు వై. వెంకటేశ్వర్లు (బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి) , నిమ్మల శ్రీనివాస్ గౌడ్ (మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్), పేరుమాళ్ల అన్నపూర్ణ (మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్), ఆకుల లవ కుశ (మాజీ కౌన్సిలర్), జీడి బిక్షం (మాజీ జెడ్పీటీసీ), నెమ్మది బిక్షం (మాజీ ఎంపీపీ), నాగార్జున (మున్సిపల్ ఫ్లోర్ లీడర్), సవరాల సత్యనారాయణ (పట్టణ అధ్యక్షుడు), బాల సైదులు గౌడ్, నరసింహారావు, సల్మా మరియు ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రామాయంపేట రెవెన్యూ డివిజన్‌ను వెంటనే ప్రారంభించాలి

- **ఉద్యమంతో సాధించుకున్న డివిజన్‌కు పూర్తిస్థాయి అధికారులు, సిబ్బందిని నియమించాలి.**
- **ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి.**
- **ఉద్యమం కోసం ఉద్యమించిన**
- **పోచమ్మల అశ్విని శ్రీనివాస్.**





**రామాయంపేట, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)**

రామాయంపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని వెంటనే ప్రారంభించి, పూర్తిస్థాయి అధికారులు, సిబ్బందిని నియమించాలని రామాయంపేట రెవెన్యూ డివిజన్ కోసం ఉద్యమించిన పోచమ్మల అశ్విని శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు రామాయంపేటకు వచ్చిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కు వినతిపత్రం అందజేశారు.

రామాయంపేట రెవెన్యూ డివిజన్ కోసం చేపట్టిన ఉద్యమానికి కాంగ్రెస్, బీజేపీతో పాటు పట్టణానికి చెందిన సంపన్న వర్గాల ప్రజలు, అన్ని కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారని తెలిపారు. రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో సుమారు ఐదు నెలల పాటు నిరాహార దీక్షలు, వివిధ రూపాల్లో ఉద్యమాలు చేపట్టినట్లు అశ్విని శ్రీనివాస్ గుర్తుచేశారు. మండుటెండల్లో సుమారు 50 డిగ్రీల ఉష్ణోగ్రతను సైతం లెక్కచేయకుండా, నెలరోజుల పాటు కురిసిన భారీ వర్షాలను సైతం ఎదుర్కొని ఉద్యమాన్ని కొనసాగించామని చెప్పారు. ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకుల

సహకారంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మెదక్ నడిబొడ్డున రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటింపజేసుకున్నామని తెలిపారు. రెవెన్యూ డివిజన్‌ను ప్రకటించడమే కాకుండా వెంటనే తాత్కాలిక ఆర్డీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, తూప్రాన్ ఆర్డీఓకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి కార్యాలయాన్ని ప్రారంభించారని ఆమె తెలిపారు. అయితే పూర్తిస్థాయి అధికారులు, సిబ్బంది నియామకం జరగకపోవడం, పూర్తిస్థాయి గెజిట్ విడుదల కాకపోవడంతో ఆ కార్యాలయం క్రమంగా మరుగున పడిపోయిందని, ప్రస్తుతం అలంకారప్రాయంగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రామాయంపేటతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల చిరకాల కోరికను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా స్పందించాలని కోరారు. వెంటనే రామాయంపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని పూర్తిస్థాయిలో ప్రారంభించి, ఆర్డీఓతో పాటు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఇచ్చిన హామీని కూడా ఆమె గుర్తుచేశారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్ కోసం తాను చేపట్టిన నిరాహార దీక్షకు మైనంపల్లి రోహిత్ మద్దతుగా వచ్చి దీక్షలో కూర్చున్నారని తెలిపారు. ప్రభుత్వంను ఒప్పించి రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని అప్పట్లో ఆయన హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం రోహిత్ మైనంపల్లి ఎమ్మెల్యేగా ఉన్నందున గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్ అంశాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా, ప్రజల ఆకాంక్ష మేరకు వెంటనే కార్యాలయాన్ని ప్రారంభించి పూర్తిస్థాయి అధికారులు, సిబ్బందిని నియమించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అశ్విని శ్రీనివాస్ కోరారు. ఈ ప్రాంత ప్రజల తరపున ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆమె విజ్ఞప్తి చేశారు.

# పాపన్నపేటకు కొత్త మండలం ఎప్పుడు

- **ఉమ్మడి మెదక్ జిల్లాలో కొత్త మండలాల ఏర్పాటు.. పాపన్నపేటకు మాత్రం మొండిచేయి**
- **మెదక్‌కు కూతవేటు దూరంలో ఉన్నా.. ఏళ్లుగా తప్పని ఎదురుచూపులు**
- **ఏడుపాయల కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌కు మోక్షమెప్పుడు**




**మెదక్ సెప్టెంబర్ 7 సిరి న్యూస్**

ఉమ్మడి మెదక్ జిల్లాలో పరిపాలనా సౌలభ్యం కోసం పలు కొత్త మండలాలు ఏర్పాటయ్యాయి. ప్రజలకు పాలనను చేరువ చేయాలనే ఉద్దేశంతో మండలాల పునర్వ్యవస్థీకరణ చేపట్టినప్పటికీ.. మెదక్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న పాపన్నపేటకు మాత్రం కొత్త మండలం ఏర్పాటు కాలేదు. పాపన్నపేట మండలాన్ని విభజించి ఏడుపాయల కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఏళ్లుగా వినిపిస్తున్నా ఇప్పటికీ అది కార్యరూపం దాల్చకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు రెవెన్యూ వ్యవసాయం సంక్షేమం పంచాయతీరాజ్ విద్య తదితర ప్రభుత్వ శాఖల పనుల కోసం మండల కేంద్రాన్ని ఆశ్రయించాల్సి వస్తోంది. కొన్ని గ్రామాల నుంచి మండల కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు ఎక్కువ సమయం, ఖర్చు అవుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేస్తే ప్రభుత్వ సేవలు తమకు మరింత చేరువవుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఏడుపాయల వనదుర్గాభవానీ ఆలయం కారణంగా ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆధ్యాత్మిక గుర్తింపు ఉంది. ఏటా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే ఏడుపాయల ప్రాంతం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పరిసర గ్రామాలను కలుపుకుని ఏడుపాయలను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ గతంలోనే తెరపైకి వచ్చింది. ఈ అంశంపై అధికారుల స్థాయిలో కసరత్తు జరిగినా తదుపరి నిర్ణయం వెలువడకపోవడంతో ప్రజల ఆశలు అలాగే మిగిలిపోయాయి మండల విభజన జరిగితే కొత్త కార్యాలయాలు అందుబాటులోకి రావడంతో పాటు వివిధ శాఖల అధికారులు స్థానికంగానే అందుబాటులో ఉంటారు. చిన్నచిన్న ప్రభుత్వ పనుల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. రైతులు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మరింత సౌకర్యం కలుగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇప్పటికే పలు ప్రాంతాలు కొత్త మండలాలుగా ఏర్పడ్డాయి. పరిపాలనా సౌలభ్యం, ప్రజల అవసరాల ఆధారంగా మండలాల పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న నేపథ్యంలో పాపన్నపేట విషయంలో మాత్రం ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదన్న ప్రశ్న స్థానికంగా వినిపిస్తోంది ఏళ్లుగా ఉన్న డిమాండ్‌ను ప్రభుత్వం మరోసారి పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పాపన్నపేట మండల విభజన అంశం ఎన్నికల సమయంలో చర్చకు రావడం ఆ తర్వాత మళ్లీ మరుగునపడటం పరిపాటిగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపాదనలు హామీలకే పరిమితం కాకుండా జనాభా గ్రామాల సంఖ్య, భౌగోళిక పరిస్థితులు రవాణా సౌకర్యాలు ప్రజలకు ఎదురవుతున్న దూరభారం తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేసి కొత్త మండలం ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మెదక్‌కు సమీపంలో ఉన్నప్పటికీ పరిపాలనా పరంగా పాపన్నపేట ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు మండల విభజన అవసరమని పలువురు అంటున్నారు. ముఖ్యంగా ఏడుపాయల కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాలకు ప్రభుత్వ సేవలు చేరువ కావడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని ఆశిస్తున్నారు

**ఏళ్లుగా ఎదురుచూపులే**

పాపన్నపేట మండల విభజన డిమాండ్ ఎప్పుడు నెరవేరుతుందన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. కొత్త మండలాల ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే సమయంలో పాపన్నపేట అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని.. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఏడుపాయల కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేసి పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసన..






- **కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు అమలు చేయాలని డిమాండ్..**

**హత్నూర, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం హత్నూర మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, రైతుబంధు, 22ఏ సమస్యల పరిష్కారం తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ హత్నూర మండల అధ్యక్షుడు రామ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంతకాలమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కదానిని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకుండా బకాయిలు పెంచుతున్నారని ఆరోపించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు రైతుబంధు నిధులు అందించాలని, మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. ఇటీవల మహిళా ఎమ్మెల్యే పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. “రేవంత్ రెడ్డి డౌన్ డౌన్”, “వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన” అంటూ నినాదాలతో హోరెత్తించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి ఎన్నికల హామీలను అమలు చేయాలని, రైతులు, మహిళలు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీపీ వావిలాల నరసింహులు, శివశంకర్ రావు, నరసింహారెడ్డి, వీరేశం గౌడ్, మాయిని శ్రీకాంత్, అర్జున్,పండుగ రవి, కృష్ణ, మెహరాజ్,ఇబ్రహీం అలీ,అజ్మత్ అలీ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో గణనాథన్ ఉత్సవాలు జరుపుకోవాలి

- **పీస్ కమిటీసమావేశంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ సూచనలు**

**పాపన్నపేట, సెప్టెంబర్ 7 సిరి న్యూస్ :**



గణేష్ నవరాత్రిఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ కోరారు. వినాయక ఉత్సవాలు ఆనందానికి ప్రతీకగా నిలవాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా అవాంఛనీయ ఘటనలుచోటుచేసుకోకుండా నిర్వాహకులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై సోమవారం పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన మంజీరా గార్డెన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిధిగా డీఎస్పీ ప్రసన్న కుమార్ హాజరై మాట్లాడుతూ గణనాథుడి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు.

**అనుమతులుతప్పనిసరి**

గణేష్ మండపాల ఏర్పాటుకు ముందుగా పోలీసులు, విద్యుత్ శాఖ నుంచి అవసరమైన అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేయవద్దని స్పష్టం చేశారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

**విద్యుత్ ప్రమాదాలపైఅప్రమత్తత**

మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్లు, వైరింగ్ విషయంలో నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. నాణ్యత లేని వైర్లు, అస్తవ్యస్తంగా వేలాడే విద్యుత్ తీగలు, ఓవర్‌లోడ్ కనెక్షన్లతో ప్రమాదాలకు అవకాశం లేకుండా విద్యుత్ శాఖ నిబంధనలను పాటించాలని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం ప్రాణాలకు ముప్పుగా మారకుండా ముందస్తు జాగ్రత్తలే రక్షణగా నిలవాలని అన్నారు.

**పెద్ద శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు వద్దు**

ఉత్సవాల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా అధిక శబ్దంతో డీజేలు, సౌండ్ సిస్టమ్స్ వినియోగించవద్దని సూచించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే పరికరాలను నిబంధనలకు విరుద్ధంగాఉపయోగించరాదని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు బాధ్యతగావ్యవహరించాలని కోరారు.

**నిమజ్జనంలో మరింత జాగ్రత్త**

వినాయక విగ్రహాల నిమజ్జనం సమయంలో భక్తులు, యువకులు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సూచించారు. చెరువులు, కుంటలు, నీటి వనరుల వద్ద లోతైన ప్రాంతాల్లోకి వెళ్లకూడదని, ఈత రానివారు నీటిలోకి దిగరాదని హెచ్చరించారు. చిన్నారులను తల్లిదండ్రులు దగ్గరుండి పర్యవేక్షించాలని, నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పండుగ ఉత్సాహం ప్రమాదాలకు దారితీయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. ఒకరి ఆనందం మరొకరికి అసౌకర్యంగా మారకుండా.. ప్రతి ఒక్కరి భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తినా, అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. "గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి. ప్రతి గుండెలో సోదరభావం నిండాలి. ఉత్సవాలు సురక్షితంగా, ప్రశాంతంగా ముగియాలి" అని డీఎస్పీ ప్రసన్నకుమార్ఆకాంక్షించారు .ఈ సమావేశంలో వివిధ గ్రామాల గణేష్ మంటపాల నిర్వాహకులు, యువకులు, ప్రజా ప్రతినిధులు,పోలీసు అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు



**పాపన్నపేట సెప్టెంబర్ 7 సిరి న్యూస్ :**

పాపన్నపేట మండలం నార్సింగి గ్రా శివారులోమ వెలసిన దారిదేవుని ఆలయంలో ఆఖరి శ్రావణ సోమవారం సందర్భంగా నిర్వహించి ప్రత్యేక పూజలు కన్నుల పండగగా జరిగాయి. ఆలయ పూజరులు దారప్ప,ప్రసాద్ అద్వర్యంలో సోమవారం వేకువ జామున గణపతి పూజతో పూజలు ప్రారంభమైయ్యాయి. అనంతరం పరమశివుడికి పళ్ళ రసాలతో విశేషాలంకరణ చేసి, పంచామృత అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, ఓడిబియ్యం తో పాటు విశేష రుద్రాభిషేకాలు, బిల్వార్చన, లింగార్చనలు తదితర కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టేక్మాల్,పాపన్నపేట మండలంలోని పలు గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సభకు వెలుతుంటే పోలీసుల పహారా

- **రోడ్డెక్కిన బిఆర్ఎస్ కెడర్**

**అమీన్ పూర్ సెప్టెంబర్ 07 సిరి న్యూస్**



ఆమీన్ పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు తో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చట్టసభలకు హాజరయ్యే హక్కు ప్రజాప్రతినిధికి రాజ్యాంగ భద్ధంగా ఉంటుంది. అసెంబ్లీ సమావేశాలకు వెళుతున్న ప్రజాప్రతినిధిని అడ్డుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. పోలీసుల అతి ప్రవర్తన ఖండన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పట్ల పోలీసు వ్యవహరించిన అమానుష ఏకపక్ష వైఖరి శోచనీయం, బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక చర్యలు ప్రజా సమస్యలను సభలో లేవనెత్తకుండా అడ్డుకునేందుకు ఈ రకమైన నిర్బంధ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నరసింహ గౌడ్, ఉపేందర్ రెడ్డి, చంద్రశేఖర్, కృష్ణ, యూనిస్, గూడెం మధుసూదన్ రెడ్డి, మణిక్ యాదవ్, యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, పృధ్విరాజ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీలు.. అమలు ఎక్కడ?

- **కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ పోరుబాట**
- **పటాన్‌చెరు తహసీల్దార్‌కు వినతిపత్రం**

**రామచంద్రపురం(పటాన్‌చెరు), సెప్టెంబర్ 7 (సిరి న్యూస్):**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పటాన్‌చెరు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గూడెం మధుసూధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరి యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు గడుస్తున్నా హామీల్లో చాలా వరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్యమా.. రౌడీ రాజ్యమా..!

- **ప్రజాస్వామ్యంపై దాడిని సహించేది లేదు.**
- **మెదక్ బస్సు డిపో రోడ్డుపై బీఆర్ఎస్ శ్రేణుల భారీ రాస్తారోకో..**
- **ప్రతిపక్ష గొంతు నొక్కే ప్రయత్నం మానుకోవాలి.**
- **ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి..**
- **బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుపై పద్మ దేవేందర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం..**

**మెదక్ సెప్టెంబర్, 07(సిరి న్యూస్)**





ప్రజల తరపున అసెంబ్లీలో ప్రశ్నించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మెదక్‌లో బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు.మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కలసి మెదక్ బస్సు డిపో రోడ్డుపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బైఠాయించి భారీ రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తే బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తారా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడం,వాటి అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షం బాధ్యత అని అన్నారు.ఆ బాధ్యతను నిర్వర్తించేందుకు అసెంబ్లీకి వెళ్తున్న ఎమ్మెల్యేలను గేటు వద్దే అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు.మాజీ మంత్రి హరీశ్‌రావు, కేటీఆర్,ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి తదితర బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద పోలీసులు అడ్డుకుని దాడి చేయడం అరెస్టు చేసి తెలంగాణ భవన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై గళం వినిపించాల్సిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలనే అసెంబ్లీలోకి రానివ్వకపోవడం ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానిస్తోందని విమర్శించారు.మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర అభ్యంతరకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి చీర లాగడం పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారని, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కూడా అడ్డుకున్న తీరును ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల గౌరవం లేకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.ప్రతిపక్ష నాయకుల అరెస్టులతో ప్రజల గొంతును నొక్కలేరని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని, అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని తేల్చిచెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా రాజకీయ కక్ష సాధింపు చర్యలను పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీని సజావుగా నడపాల్సిన ప్రభుత్వం ప్రతిపక్షాన్ని అడ్డుకోవడం మానుకోవాలని, ప్రజా సమస్యలపై చర్చకు అవకాశం కల్పించాలని సూచించారు.
రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మరింత బలంగా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కించపరుస్తుంది.**

**చౌదరి చరిత మున్సిపల్ కౌన్సిలర్ రామాయంపేట.**

చ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం.. మహిళల పట్ల దురుసుగా వ్యవహారిస్తున్న తీరు చాలా దారుణం అని రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ చౌదరి చరిత మండిపడ్డారు.చిత్తశుద్ధి లేని ప్రభుత్వనికి మహిళల పట్ల కనీస గౌరవం లేదన్నారు.ప్రజాస్వామ్యం లో ప్రజాసమస్యలపై ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అసెంబ్లీ ముందు మహిళా శాసనసభ్యులపై జరిగిన తీరును తీవ్రంగా కండిస్తున్నామన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు.. బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఆగ్రహం

- **తాత మధును పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్**

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్):**



అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎదుట నిర్వహించిన ఆందోళనలో ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ, పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొల్కూరి నర్సింహారెడ్డి అన్నారు. స్పీకర్, ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధును బీఆర్ఎస్ నుంచి బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. స్పీకర్ తన విశిష్ట అధికారాలను ఉపయోగించి ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాలని కోరారు. దళితుల పట్ల గౌరవం ఉంటే బీఆర్ఎస్ నాయకత్వం ఈ విషయంలో తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడకుండా బీఆర్ఎస్ నాయకులు ఆందోళనల పేరుతో డ్రామాలు చేస్తున్నారని నర్సింహారెడ్డి విమర్శించారు. మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్ కూడా తాత మధు వ్యాఖ్యలను ఖండించారు.

# విద్యార్థుల హక్కులకై పోరాడితే అరెస్టులా



- **ప్రభుత్వంపై కమలనాథుల మండిపాటు**
- **పోలీస్ బలగాలతో గొంతు నొక్కలేరు**
- **ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు నిద్రపోం బిజెపి నేతల హెచ్చరిక**

**బాచుపల్లి సెప్టెంబర్ 07 సిరి న్యూస్**


పెండింగ్లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి అని, బాచుపల్లి బిజెపి నాయకులు సుబ్బారావు ఆధ్వర్యంలో యువత సోమవారం చలో అసెంబ్లీ ముట్టడించే ప్రయత్నంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం, సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు బకాయలు చెల్లించకపోవడం వల్ల లక్షలాది మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అంధక, వారి చదువులు,భవిష్యత్తు ప్రమాదంలోపడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల పక్షాన, న్యాయంగా ప్రశ్నిస్తుంటే సమస్య పరిష్కరించాల్సింది పోయి, పోలీసు బలగాలతో గొంతు నొక్కాలని ప్రభుత్వం చూస్తుందని, ఆయన మండిపడ్డారు. పోరాటం ఆపేది లేదు, అరెస్టులు పోలీసుల అడ్డుకట్టలకు భయపడేది లేదని చివరి రూపాయి బకాయి, విడుదల వరకు ఈ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆలయ ప్రధాన ద్వారం నిర్మాణానికి శ్రీకారం

- **అంబేద్కర్ కాలనీలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్):**

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న పోచమ్మ తల్లి దేవాలయానికి ప్రధాన ద్వారం కడప నిర్మాణ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన ద్వారం నిర్మాణానికి శ్రీకారం చుట్టే కార్యక్రమంలో భాగంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణం పూర్తయితే కాలనీ ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యా రెడ్డి, కౌన్సిలర్లు ప్రమీల, ఆలయ దాత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, కాలనీ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట.సెప్టెంబర్ 7. (సిరిన్యూస్)**

సదాశివపేట మండలంలోని ఇశ్రీతాబాద్ గ్రామంలో ఇందిరమ్మ గృహం ప్రారంభించిన టీజీఐఐసీ ఛైర్పర్సన్ నిర్మలజగ్గారెడ్డి, గ్రామ సర్పంచ్ బలరాంఅనితశ్రీనివాస్, ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి సమర్థ వంతంగా అమలు చేసి పెద ప్రజలకి ఆదుకుంటుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మా నాయకుడు తూర్పు జయ ప్రకాశరెడ్డి సహకారంతో టీజేఏసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేసినందుకు ధన్యవదములు తెలియచేసిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు మల్లికార్జును పటేల్, ఎల్లారం సర్పంచ్ మల్లేశం, మంచిరెడ్డపల్లి సర్పంచ్ మోహనగౌడ్, ఇశ్రీతాబాద్ గ్రామ ఉప సర్పంచ్ కట్టేకోశే శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టకోశే నవీన్, గ్రామ వార్డ్ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మకూరు బస్వారాజు,ఇశ్రీతాబాద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాచిరెడ్డిపల్లి లో రైతుల సమావేశం



**సదాశివపేట. సెప్టెంబర్ 7. (సిరిన్యూస్)**

సదాశివపేట మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ వరిలో సన్న రకాలు వేసిన రైతులు పంట వివరాలు నమోదు చేసుకోగలరని కోరుచున్నాము .రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల అనుసారం ప్రభుత్వం ప్రకటించిన వరిలో సన్న రకాలు సాగు చేసిన రైతులకు అదనంగా 500 రూపాయలు బోనస్ ప్రకటించడం జరిగినది. ప్రభుత్వం ప్రకటించిన వరిలో ఏడు సన్న రకాలు 1)బిపిటి 5204 2) హెచ్ఎంటి సోనా 3) ఆర్ ఎన్ ఆర్ 15048 తెలంగాణ సోనా 4) కే ఎన్ ఎం 1638 5) జైశ్రీరామ్ 6) wgl 44 సిద్ధి 7) కెఎన్ఎమ్ 7715 కావున రైతులందరికీ తెలియజేశామన్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వరిలో సన్న రకాలు ఎవరైతే సాగు చేశారో, ఆ రైతులందరూ సంబంధిత డీలర్ దగ్గర గాని ఏఈఓ దగ్గర గానీ పేర్లు నమోదు చేసుకొని ప్రభుత్వము ప్రకటించిన 500 రూపాయలు బోనస్ లబ్ధి పొందగలరని అన్నారు. చివరి తేదీ ఈ నెల 10వ తేదీ వరకు నమోదు చేసుకోగలరు ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ లు, ఏ ఈ ఓ ప్రభు చరణ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువగా పోస్టాఫీస్ సేవలు



- **నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన**
- **మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**

**గుమ్మడిదల సెప్టెంబర్ 7 (సిరి న్యూస్ ):**

ప్రజలకు మరింత చేరువగా పోస్టాఫీస్ సేవలు అందుతున్నాయని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేసిన పోస్టాఫీస్ కార్యాలయాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పోస్టల్ సేవలు అందుబాటులో ఉండేలా నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పోస్టాఫీస్ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తహసిల్దార్ పరమేశం, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు కత్తుల రమేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆర్థిక సహాయం.

**రామాయంపేట, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)**



మెదక్ జిల్లా రామాయంపేట మండలం వెంకటాపూర్ ఆర్ గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున 4:40 గంటలకు వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపన శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం గ్రామ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు వెంకు గారి రాజిరెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుతారి శ్రీనివాస్, హనుమొల్ల నర్సింలు, హనుమాన్ల కింది స్వామి, కీసరి రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- **అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**
- **విద్యార్థుల హక్కుల కోసం పోరాడితే అరెస్టులా?**
- **బీజేపీ మండల అధ్యక్షుడు చింతల యాదగిరి ముదిరాజ్**




**గుమ్మడిదల, సెప్టెంబర్ 7 ( సిరి న్యూస్):**

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనకుండా సోమవారం గుమ్మడిదల పోలీసులు బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షుడు చింతల యాదగిరి ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రభుత్వం విడుదల చేయాల్సిన బకాయిలు నిలిచిపోవడంతో అనేక మంది విద్యార్థులు తమ చదువును కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల కోసం వారి భవిష్యత్తు కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు నర్సపల్లి రాజిరెడ్డి విద్యార్థుల హక్కుల కోసం ప్రశ్నిస్తే అరెస్టులా? ప్రజా సమస్యలపై పోరాడితే పోలీసు కేసులా? ప్రశ్నించారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అణిచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని అన్నారు. విద్యార్థులకు రావాల్సిన నిధులను విడుదల చేయకుండా, వాటి కోసం పోరాటం చేస్తున్న వారిని అరెస్ట్ చేయడం ప్రభుత్వానికి తగదని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టులు, పోలీసు కేసులు, నిర్బంధాలతో బీజేపీ ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు, వారికి న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని హెచ్చరించారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మండలంలోని బీజేపీ నాయకులను రామ్‌రెడ్డి శ్రీనివాస్, ఉదయ్‌కుమార్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి గుమ్మడిదల పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు.

# ప్రజా గొంతుకను అణచడం సరికాదు





- **ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం**
- **రామాయంపేటలో భారీ రాస్తారోకో..**

**రామాయంపేట, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)**

అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు నల్ల దుస్తులతో వెళ్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రామాయంపేటలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. పట్టణంలోని బస్టాండ్ ఎదుట నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఆందోళన కారణంగా బస్టాండ్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడి రహదారి నుంచి తప్పుకోవాలని సూచించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకోను విరమించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ చౌదరి చరిత, బీఆర్ఎస్ నాయకులు చౌదరి సుప్రభాతరావు, ఎస్కే హైమద్, మద్దెల రమేష్మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. అలాంటి ప్రజాప్రతినిధులను సభకు వెళ్లకుండా అడ్డుకోవడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతులను అణచివేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గొంతు నొక్కేందుకు ప్రయత్నించారని, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కిందపడేసి పోలీసులు బయటకు తీసుకెళ్లారని వారు ఆరోపించారు. యాదవరెడ్డి కాళ్లను తొక్కారని, మహిళా ప్రజాప్రతినిధి సునీత పట్ల కూడా పోలీసులు అమానుషంగా వ్యవహరించారని విమర్శించారు. ప్రజాప్రతినిధుల పట్ల బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చ తెస్తుందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును కాలరాయొద్దని, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే అవకాశాన్ని అడ్డుకోవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు బీఆర్ఎస్ తరఫున పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉమామహేశ్వర్, హస్నుద్దీన్, రొయ్యల నవీన్, రాచూరి శ్రీను, దోమకొండ శ్రీనివాస్, రాంకీ, వంశీతో పాటు పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో యువకుడి ఆత్మహత్యాయత్నం





- **పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న పెయింటర్..**
- **90 శాతం కాలిన గాయాలు.**
- **గాంధీ ఆసుపత్రికి తరలింపు..**
- **ఘటనపై పోలీసుల దర్యాప్తు**

**రామాయంపేట, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్ )**

**మెదక్ జిల్లా**

రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో సోమవారం మధ్యాహ్నం తీవ్ర కలకలం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన పెయింటర్ దుర్గాప్రసాద్ (సోను) పోలీస్‌స్టేషన్‌లోనే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడిని తొలుత స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతని శరీరంపై సుమారు 90 శాతం కాలిన గాయాలైనట్లు సమాచారం. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. దుర్గాప్రసాద్ సోమవారం మధ్యాహ్నం రామాయంపేట పోలీస్‌స్టేషన్‌కు వచ్చాడు. అనంతరం తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. దీంతో స్టేషన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఓ హెడ్ కానిస్టేబుల్‌కు కూడా గాయాలైనట్లు సమాచారం. కాగా, దుర్గాప్రసాద్ ఆత్మహత్యాయత్నం వెనుక ఓ యువతితో కొనసాగుతున్న వివాదం కారణమై ఉండొచ్చని తెలుస్తోంది. పట్టణానికి చెందిన ఓ యువతిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడంటూ ఆమె గత మే నెలలో షీ టీమ్‌కు ఫిర్యాదు చేసినట్లు రామాయంపేట సీఐ సైదా నాయక్ తెలిపారు. తాజాగా మరోసారి వేధింపులకు పాల్పడుతున్నాడంటూ యువతి తల్లిదండ్రులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో దుర్గాప్రసాద్ మనస్తాపానికి గురై పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. అయితే ఘటనకు దారితీసిన పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్ సెప్టెంబర్,07(సిరి న్యూస్)**



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. అందులో భూభారతి 22, ఇందిరమ్మ ఇల్లు 09, పెన్షన్లు 05, ఇతర 25 మొత్తం 61 స్వీకరించామన్నారు. అనంతరం సీఎం ప్రజావాణి, జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. అధికారులందరూ సమయ పాలన పాటించాలన్నారు.



## అసెంబ్లీ వద్ద ఘటన ప్రజాస్వామ్యంలో చీకటి రోజు

- **మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి.**

**మెదక్ సెప్టెంబర్,07(సిరి న్యూస్)**

అసెంబ్లీ వద్ద జరిగిన ఘటన ప్రజాస్వామ్యంలో చీకటి రోజుగా మిగిలిపోతుందని మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని, ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడంతో పాటు వారిపై దాడి చేయడం దారుణమన్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి ఘటనలు జరగలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలనే అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావాలని మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అసెంబ్లీకి రావడం కంటే ప్రజాక్షేత్రంలో ప్రజలతో కలిసి ఉండి, వారి సమస్యలపై పోరాడుతామని తెలిపారు. త్వరలో పాలమూరురంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టులను ప్రజలతో కలిసి సందర్శించి, ఆయా ప్రాజెక్టుల పరిస్థితిపై చర్చిస్తామని మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి వెల్లడించారు.

# ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపుతున్న మెదక్ జిల్లా రైతాంగం

- **జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్**

**కొల్చారం సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)**

మెదక్ జిల్లాలోని రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయంగా అధిక ఆదాయం అందించే ఆయిల్‌పామ్ సాగు వైపు ఆసక్తి చూపుతున్నారనీ జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ అన్నారు.
సోమవారం కొల్చారం మండలంలోని తుక్కపూర్ గ్రామాలలో దుర్గ రాణి వ్యవసాయ భూమి తో పాటు వివిధ మండలలో ఈరోజు 29 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ..ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సాగుకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉండటంతో జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందనీ, ఆయిల్‌పామ్ పంటకు నీటి వసతి ఉన్న భూములు అనుకూలంగా ఉంటాయని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. జిల్లా లక్ష్యం 2500 ఎకరాల్లో పంట నమోదు కోసం ఉద్యానవన శాఖ అధికారులు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పంట సాగు విధానం, మొక్కల ఎంపిక, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, తెగుళ్ల నివారణ, అంతర పంటల సాగు తదితర అంశాలపై రైతులకు శిక్షణ, సాంకేతిక సూచనలు అందిస్తున్నారనీ పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా దీర్ఘకాలికంగా ఆదాయం పొందే అవకాశం ఉండటంతో రైతులు ఈ పంటపై ఆసక్తి కనబరుస్తున్నారనీ, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, నాణ్యమైన మొక్కల సరఫరా, సాగు సాంకేతికతపై మార్గదర్శకత్వం వంటి సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారి సూచిస్తున్నారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును మరింత ప్రోత్సహించేందుకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నారు. ఆసక్తి ఉన్న రైతులు తమ సమీప వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించి ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసచారి,సంబంధిత శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.





# కొల్చారం మండల వ్యాప్తంగా నిరసన







**కొల్చారం సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)**

ప్రభుత్వం నిర్వహిస్తున్న శాసనసభ సమావేశాల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన శాసన సభ్యులను కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలని అవమాన పరిచినందుకు నిరసిస్తూ కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ యువత అధ్యక్షులు కోనపూర్ సంతోష్ రావు ముత్యం గారి సంతోష్ కుమార్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి మాజీ ఎంపీపీ అరిగే రజిని రమేష్‌కుమార్ శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో మెదక్ హైదరాబాద్ ప్రధాన రహదారి పై మెరుపు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డికి అనుకూలంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వం వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాజా గౌడ్ కోరంపల్లి గోపి అనుమాన శ్రీధర్ పాండ్ర వెంకటేశం దుర్గాప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నల్లవల్లి పంచాయతీకి నూతన కార్యదర్శిని నియమించాలి

- **నాలుగు నెలలుగా ఖాళీగా ఉన్న పోస్టు**
- **ప్రజావాణిలో వినతిపత్రం**


**గుమ్మడిదల, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్ ) :**

గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బదిలీపై వెళ్లి దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ నూతన పంచాయతీ కార్యదర్శిని నియమించకపోవడంపై గ్రామ ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీకి వెంటనే నూతన కార్యదర్శిని నియమించాలని కోరుతూ సోమవారం గుమ్మడిదల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్లవల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎర్రోళ్ల పోచయ్య, వార్డు సభ్యులు కుమ్మరి ఆంజనేయులు, వార్డు సభ్యురాలు బనక యాదమ్మ, మల్లేశం తదితరులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ కార్యదర్శి బదిలీపై వెళ్లిన అనంతరం నాలుగు నెలలుగా ఆ స్థానం ఖాళీగానే ఉండడంతో గ్రామపంచాయతీకి సంబంధించిన పలు పరిపాలనా పనులు, ప్రజలకు అందాల్సిన సేవలు సకాలంలో అందడం లేదని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి పనులతో పాటు పంచాయతీ పరిపాలనకు సంబంధించిన సమస్యలు కూడా ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నల్లవల్లి గ్రామపంచాయతీకి వెంటనే పూర్తిస్థాయి పంచాయతీ కార్యదర్శిని నియమించి పరిపాలనను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్, వార్డు సభ్యులు అధికారులను కోరారు.



# అక్రమ అరెస్టులతో ప్రజాపక్షాన్ని అణచలేరు





- **ప్రతిపక్ష గొంతు నొక్కే ప్రయత్నాలు మానుకోవాలి**
- **గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :**

ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులతో ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్షాన్ని అణచివేయడం సాధ్యం కాదని గుమ్మడిదల మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజల తరపున ప్రతిపక్షంగా ప్రశ్నించే హక్కును హరించే ప్రయత్నాలను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రజా సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని పార్టీ నాయకులు ఆరోపించారు. మహిళా ప్రజాప్రతినిధులను సైతం గౌరవించకుండా పోలీసులతో నిర్బంధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఈ అరెస్టులకు నిరసనగా గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ రహదారి పై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నాలు సరికాదన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు వెళ్లే ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తన నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తోందని ఆరోపించారు. ప్రజల కోసం పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులను, ప్రజాప్రతినిధులను అక్రమ అరెస్టులు, పోలీసు నిర్బంధాలతో అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఆ హక్కును కాలరాయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై తమ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అతి త్వరలో కాంగ్రెస్ పార్టీ విధానాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మేడిపల్లి మురళి, సురభి కుమార్ గౌడ్, శ్రీచూర్ణం చక్రపాణి, అభిషెట్టి రాజశేఖర్, కోఆప్షన్ సభ్యులు ఫయాజ్, సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి...



- **బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్!**

**శివంపేట్ సెప్టెంబర్ 7( సిరి న్యూస్ )**

*శివ్వంపేట మండలానికి సమీపంలో ఉన్న బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ వల్ల ఎన్నో ఏండ్లుగా నర్సాపూర్ గజ్వేల్ నియోజకవర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచన మేరకు భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే, రైల్ నిలయం సికింద్రాబాద్ లో రైల్వే జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్ కు సమస్యను వివరించి రఘునందన్ రావు ఇచ్చిన రిక్వెస్ట్ లెటర్ ను ఆయనకు అందజేయడం జరిగింది. అనంతరం రైల్వే జనరల్ మేనేజర్ మాట్లాడుతూ అతి త్వరలో సమస్యను పరిశీలించి, బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల, ఎరుకల భిక్షపతి , అల్లీపూర్ సర్పంచ్ చింతకాయల కుమార్, మండల ఉపాధ్యక్షులు అయ్యగారి షాదుల్లా తదితరులు పాల్గొన్నారు


RAGHUNANDAN RAO MADHAVANENI
MEMBER OF PARLIAMENT
(LOK SABHA)
MEDAK - TELANGANA

Thanking you,

Yours faithfully,

# రైతు భీమాను వెంటనే అమలు చేయాలి ....



- **రైతు రక్షణ సమితి సభ్యులు సమస్యలపై కలెక్టర్కు వినతిపత్రం!!!**

**శివంపేట్ సెప్టెంబర్ 7 ( సిరి న్యూస్ )**

తెలంగాణలో ఆగస్టు 13 నుంచి నిలిపివేసిన రైతు భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. యూరియా యాప్ మండలాలవారీగా విభజించి ప్రత్యేక యాప్ ను రూపొందించాలని, వ్యవసాయానికి ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన 33 రకాల వరి పంటలకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మైసయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి పరశురాం యాదవ్,సభ్యులు మల్లేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నయాబ్ సంస్థ సమాజ సేవ లో ముందుటాం



- **నయాబ్ గ్రూప్ అధినేత మహమ్మద్ వాజీద్.**

**సదాశివపేట.సెప్టెంబర్ 7. (సిరిన్యూస్)**

నయాప్ రియల్ ఎస్టేట్ రంగంలో 12 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని నయాబ్ గ్రూప్ అధినేత మహమ్మద్ వాజిద్ తెలిపారు. ఈ సందర్భంగా వాజిద్ మాట్లాడుతూ నయాబ్ సంస్థ స్థాపించి 12 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నయాబ్ వెంచర్లో కొనుగోలుదారులకు మార్కెట్ లోని ధర కన్నా 30% డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నయాబ్ సంస్థ రియల్ ఎస్టేట్లో ఇప్పటివరకు పదివేల ప్లాట్లు కస్టమర్లకు అమ్మడం జరిగింది అన్నారు. కస్టమర్ల నుండి ఇలాంటి కాంప్లెట్లు లేకుండా బిజినెస్ నిర్వహించమన్నారు. 10 వెంచర్లు పూర్తి చేశామని, మరో 8 వెంచర్లను మార్కెట్లోకి తీసుకొస్తున్నామన్నారు. సమాజ సేవలో కూడా ముందుంటామని నయాబ్ చైర్మన్ ఎండి వాజిద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ పజిల్, మహమ్మద్ వజహేత్, మహమ్మద్ మేనేజ్మెంట్ డైరెక్టర్, మరియు నయా గ్రూప్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోయ వాల్మీకి కులస్తులనుఎస్టీ జాబితాలో చేర్చాలి

- **కార్పొరేషన్కు సీఎం రేవంత్ రెడ్డి 100 కోట్ల నిధులు కేటాయించడం పట్ల హర్షం.**
- **బోయ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప.**

**రామాయంపేట, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)**



రామాయంపేట మండలం ఆర్.వెంకటాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగిన వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. సోమవారం వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోయ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయ వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఇదే అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించామని, దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. బోయ వాల్మీకి సమాజం అభ్యున్నతికి ప్రభుత్వం మరింతగా సహకరించాలని ఆయన కోరారు. బోయ వాల్మీకి కార్పొరేషన్‌కు రూ.100 కోట్ల నిధులు కేటాయించడం పట్ల గట్టు తిమ్మప్ప హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను సమాజంలోని పిల్లల భవిష్యత్తు, విద్య, అభివృద్ధికి ఉపయోగించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

వాల్మీకి మహర్షి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకుని వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఆర్.వెంకటాపూర్‌లో వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యెంకుగారి ఉమా సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు, బోయ వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు సుతారి శ్రీనివాస్, నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

- **అసెంబ్లీ ముట్టడిని అడ్డుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరి**
- **బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు**

**రామాయంపేట, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)**



విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను సకాలంలో విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు తీవ్రంగా విమర్శించారు.

విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని, బీజేపీ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. సోమవారం నాడు ఆయన రామాయంపేటలో మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందక అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ కీలక సమస్యపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని రాగి రాములు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన నిర్లక్ష్య వైఖరిని విడనాడి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షాన మరింత పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని, ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి, మండల అధ్యక్షులు నవీన్, అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి, నందిగామ సర్పంచ్ ఆకుల రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రంగయ్య, దంతపల్లి సర్పంచ్ బాలరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శేఖర్, అక్కన్నపేట మాజీ సర్పంచ్ వెనుముల సిద్ధరాములు, పట్టణ మాజీ అధ్యక్షులు భానుచందర్, కిసాన్ మోర్చా కార్యదర్శి ఏలగారి అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శి అక్కల అనిల్, యువ మోర్చా నాయకులు భాష, అనిల్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల్లో ఉత్సాహం నింపిన క్రికెట్ పోటీలు

- **విజయవంతంగా ముగిసిన గుమ్మడిదల ప్రీమియర్ లీగ్**
- **విజేతగా గుమ్మడిదల ఈగల్స్ జట్టు**
- **మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 9 (సిరి న్యూస్ ) :**



యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వం తో పాటు క్రమశిక్షణ పట్టుదల స్నేహ భావం పెంపొందుతాయని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన గుమ్మడిదల ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. స్థానిక యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు స్నేహ భావం, ఐక్యతను పెంచే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీల్లో పలువురు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో గుమ్మడిదల ఈగల్స్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచి విజేతగా నిలిచింది. గుమ్మడిదల పవర్ హిట్టర్స్ జట్టు ద్వితీయ స్థానాన్ని, గుమ్మడిదల బుల్స్ జట్టు తృతీయ స్థానాన్ని సాధించాయి. విజేత జట్లకు నిర్వాహకులు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ పోటీల నిర్వహణకు ఆర్థికంగా సహకరిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించిన కరుణాకర్ గౌడ్ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు స్నేహభావం, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని వారు పేర్కొన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో సురేష్, నరేష్, పవన్, సన్నీల్లు కీలకంగా వ్యవహరించారు. పోటీల్లో పాల్గొన్న అన్ని జట్ల క్రీడాకారులు, జట్టు నాయకులు, క్రీడాభిమానులు, పోటీల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడా స్ఫూర్తి, స్నేహభావం, ఐక్యతను చాటుతూ గుమ్మడిదల ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

# కేసీఆర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి







- **మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు.**
- **డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం**
- **సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.**
- **విషపూరిత పాములు సంచారం.**
- **ప్రజావాణిలో 8వ వార్డు కౌన్సిలర్ శంకర్‌గౌడ్ వినతి**

**రామాయంపేట, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)**

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కేసీఆర్ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని 8వ వార్డు కౌన్సిలర్ జాలిగామ శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ కాలనీలో సుమారు 250 కుటుంబాలు, దాదాపు వెయ్యి మంది ప్రజలు నివసిస్తున్నారని, కాలనీలో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలనీలో మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, అండర్ డ్రైనేజీ పనులు చేపట్టడంతో పాటు నూతన డ్రైనేజీ కాలువలు నిర్మించాలని కోరారు. కాలనీలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని, ప్రధాన రహదారి వద్ద అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.అలాగే కాలనీలో గడ్డి, పిచ్చి చెట్లు విపరీతంగా పెరిగిపోవడంతో విషపూరిత పాములు, ఇతర జీవులు సంచరిస్తున్నాయని, వాటిని తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతిరోజూ చెత్త సేకరణ వాహనం కాలనీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, వీధిలైట్లను మరమ్మతులు చేసి ప్రతి వీధిలో వెలుతురు ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అత్యవసరంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని శంకర్‌గౌడ్ కోరారు. సమస్యలను ఎమ్మెల్యే, సంబంధిత ప్రభుత్వ అధికారులు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# పోలీసుల అసభ్యకర ప్రవర్తనకు నిరసనగా ధర్నా!



**శివంపేట్ సెప్టెంబర్ 7( సిరి న్యూస్ )**

అసెంబ్లీ ఎదుట నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మరియు ఇతర ఎమ్మెల్యేలు పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ, శివంపేట్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా రమణ గౌడ్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రజాప్రతినిధి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు సరికాదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సునీత లక్ష్మారెడ్డి పై జరిగిన అవమానకరమైన వ్యవహారానికి వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శివంపేట్ మండల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రాస్తారోకో, ధర్నా చేస్తున్న నాయకులను కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి శివంపేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మెదక్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా,మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండలంలోని వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి



- **మండపాల నిర్వాహకుల సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు.**
- **శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ముందస్తు చర్యలు.**
- **పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశంలో**
- **జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు.**



**మెదక్ సెప్టెంబర్,07(సిరి న్యూస్)**

వినాయక చవితి, గణేష్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా శాంతిభద్రతలు, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఆధ్వర్యంలో పోలీస్ అధికారులతో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు, ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గణేష్ మండపం వద్ద భద్రతా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీసులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని తెలిపారు. నిమజ్జనం, ఊరేగింపు మార్గాలను ముందుగానే పరిశీలించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సిద్ధం చేయాలని ఎస్పీ ఆదేశించారు. రద్దీ ప్రాంతాల్లో తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఊరేగింపుల్లో డీజేలు, అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలు, మద్యం సేవించి పాల్గొనడం వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ స్పష్టం చేశారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మెదక్ డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, రాజశేఖర్ రెడ్డి, జార్జ్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు పాల్గొన్నారు.

# సునీత లక్ష్మారెడ్డిపై పోలీసుల తీరును ఖండిస్తూ రాస్తారోకో

**హత్నూర, సెప్టెంబర్, (07 సిరి న్యూస్):**

రాజ్యాంగబద్ధంగా ప్రజాక్షేత్రంలో ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికై, అసెంబ్లీ సమావేశాలకు ఆహ్వానం మేరకు హాజరైన నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ సోమవారం రాస్తారోకో నిర్వహించారు. సునీత లక్ష్మారెడ్డిపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ నిరసనకారులు రోడ్డుపై బైఠాయించారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధిని అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే క్రమంలో పోలీసులు అడ్డుకోవడం, దాడికి పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసులతో సునీత లక్ష్మారెడ్డిపై దాడి చేయించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని నిరసనకారులు అజ్మత్ అలీ తెలిపారు. సునీత లక్ష్మారెడ్డిపై జరిగిన ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో కొద్దిసేపు రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం పోలీసులు ఆందోళనకారులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు.

# ఉసిరితో ఇన్ని ఆరోగ్యప్రయోజనాలా?

చలికాలంలో ఎక్కువగా లభించే ఉసిరి ఆరోగ్యానికి అవసరమైన ఎన్నో పోషకాలను కలిగి ఉంటుంది. ఆయుర్వేదంలో వివిధ అనారోగ్య సమస్యలను తగ్గిచడానికి ఉసిరి వినియోగిస్తారు. ఉసిరి ముఖ్యంగా చలికాలంలో వచ్చే అనారోగ్య సమస్యల నుంచి కాపాడుతుంది. ఉసిరిని ఎలా తీసుకున్నా శరీరానికి పోషకాలు అందుతాయి. అయితే ప్రతి రోజూ ఉదయం పరగడుపున ఉసిరి తినడం వల్ల మరింత బెటర్ అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఓ అంచనా ప్రకారం..100 గ్రాముల ఉసిరిలో 44 కేలరీలు, 252 మిల్లీ గ్రాముల విటమిన్ C,4.3 గ్రాముల ఫైబర్,0.58 గ్రాముల కొవ్వు, 0.20 మిల్లీ గ్రాముల ఐరన్,10.18 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 0.88 గ్రాముల ప్రోటీన్, 290 IU విటమిన్ A, 25 మిల్లీ గ్రాముల కాల్షియం,20 మిల్లీ గ్రాముల భాస్వరం ఉంటాయి.

కార్తీక మాసంలో ఆ చెట్టు కింద భోజనం చేయాలట.. అలా చేస్తే యోగ ఫలితాలు పొందొచ్చట? ఆ చెట్టు ఏంటంటే?"కార్తీక మాసంలో ఆ చెట్టు కింద భోజనం చేయాలట.. అలా చేస్తే యోగ ఫలితాలు పొందొచ్చట? ఆ చెట్టు ఏంటంటే?"

ప్రతి రోజూ పరగడుపున ఉసిరి తింటే ప్రయోజనాలివే

రోగనిరోధక శక్తి పెరుగుదల

ఉసిరి..విటమిన్ సితో నిండి ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. శరీరానికి అంటువ్యాధులు మరియు అనారోగ్యాలతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది సీజనల్ డీసీజెస్ అంటే దగ్గు, జలుబుతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది.

జీర్ణ ఆరోగ్యం మెరుగు

ఉసిరి జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది, గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెరుగైన జీర్ణక్రియ, పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, ఇతర జీర్ణ సమస్యలను నివారించడానికి కూడా సహాయపడుతుంది. రోజూ ఉసిరి తింటే బోలెడు లాభాలు.. ఇక ఆరోగ్యం మీ చేతుల్లోనే..! రోజూ ఉసిరి తింటే బోలెడు లాభాలు.. ఇక ఆరోగ్యం మీ చేతుల్లోనే..!

చర్మ ఆరోగ్యం మెరుగు

ఉసిరిలోని యాంటీఆక్సిడెంట్లు,విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. ముడతలను తగ్గిస్తుంది,మొత్తం చర్మ ఆకృతిని మెరుగుపరుస్తుంది.

జుట్టు పెరుగుదల

ఉసిరికాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించవచ్చు. ఉసిరిలోని అధిక ఐరన్, కెరోటిన్ కంటెంట్ కారణంగా జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడం ద్వారా జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

గుండె ఆరోగ్యానికి బెటర్

ఉసిరి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది, మంచి కొలెస్ట్రాల్ పెంచుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రించడంలో కూ డా సహాయపడుతుంది. ఉసిరికాయతో ఎన్నో ప్రయోజనాలు..! పుష్కలంగా వైటమిన్ సి..గర్భిణులకు ఫాలిక్ యాసిడ్..!"

బరువు తగ్గడంలో సహాయం

ఉసిరి బరువు తగ్గించే ప్రణాళికకు ప్రయోజనకరమైన అదనంగా ఉంటుంది. ఇది అధిక విటమిన్ సి కంటెంట్‌ను కలిగి ఉంటుంది.. ఇది జీవక్రియను పెంచుతుంది, కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ సంతృప్తిని ప్రోత్సహిస్తుంది, ఆకలిని, కేలరీల తీసుకోవడం తగ్గిస్తుంది. అదే సమయంలో జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది, ఇది సహజమైన పద్ధతిలో బరువు తగ్గించడానికి సహాయాన్ని చేస్తుంది.

కంచి చూపు మెరుగుదల

ఉసిరిలోని కెరోటిన్ కంటెంట్ కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దృష్టిని మెరుగుపరుస్తుంది. కంటిశుక్లం, వయస్సు సంబంధిత మచ్చల క్షీణతను నివారించడంలో సహాయపడుతుంది.

బ్లడ్ లో షుగర్ లెవల్స్ కంట్రోల్

ఉసిరి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. షుగర్ ఉన్నవారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. డయాబెటిక్ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో ఉసిరి సహాయపడుతుంది.



# టీ, కాఫీలతో క్యాన్సర్ ముప్పు

**ఉదయం లేవగానే మనందరికీ టీ కావాల్సిందే. కొంతమందికి కాఫీ అలవాటు ఉంటుంది. తలనొప్పిగా ఉన్నా, కొంచెం స్ట్రెస్‌గా అనిపించినా టీ, కాఫీలు తాగేస్తుంటాం. అది కూడా చాలా వేడిగా ఉండాల్సిందే. నోరు కాలినా, నాలుక తడబడినా టీ లేదా కాఫీ వేడి వేడిగా ఉన్నప్పుడే తాగేయాలి అని అనుకుంటాం. అలా తాగితేనే అందం, ఆనందం అని భావిస్తుంటాం. అయితే ఇలా తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని తాజాగా ఓ అధ్యయనంలో తేలింది. వేడి వేడిగా ఉన్నప్పుడు టీ, కాఫీ తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అందులో వెల్లడైంది. అసలు వేడి వేడిగా టీ లేదా కాఫీ తాగితే ఎందుకు ప్రమాదం, అధ్యయనంలో ఏం తేలింది అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. టీ మరియు కాఫీతో సిగరెట్ తాగడం చాలా ప్రమాదకరం..వీరికి మాత్రం ప్రాణాంతకం.."టీ మరియు కాఫీతో సిగరెట్ తాగడం చాలా ప్రమాదకరం..వీరికి మాత్రం ప్రాణాంతకం.." అన్నవాహిక దెబ్బతింటుంది. సాధారణంగా మనం వేడి లేదా చల్లటి వస్తువులు తినేటప్పుడు అన్నవాహిక వద్ద వేడిగా ఉండడం గమనిస్తుంటాం. అయితే అత్యంత వేడిగా ఉండే కాఫీ లేదా టీ తాగేటప్పుడు అన్నవాహిక దెబ్బతింటుందని నిపుణులు తేల్చారు. అలాగే అన్నవాహిక పొలుసులు కణాలు క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని, దీని ద్వారా అన్నవాహిక క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.**

## ఎలా వస్తుంది?


మీరు రోజూ తాగే 'టీ'లో ఈ 7 మసాలా దినుసుల్లో ఏదో ఒకటి కలుపుకోండి..మీ శరీరంలో జరిగే అద్భుతాలు చూడండి"మీరు రోజూ తాగే 'టీ'లో ఈ 7 మసాలా దినుసుల్లో ఏదో ఒకటి కలుపుకోండి..మీ శరీరంలో జరిగే అద్భుతాలు చూడండి"

నిపుణుల ప్రకారం.. అలాగే ఆ అధ్యయనంలో తేలింది ఏంటంటే.. వేడి వేడిగా టీ లేదా కాఫీ తాగడం వల్ల సత్వరమే క్యాన్సర్ వచ్చే ప్రమాదం లేనప్పటికీ.. దీర్ఘకాలంలో ఇలానే వేడి వేడి టీ, లేదా కాఫీ తాగడం వల్ల కచ్చితంగా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎక్కువ కాలంలో అన్నవాహిక వేడి వేడి పానీయాలను గ్రహించడం వల్ల అనవసరమైన, అసాధారణమైన కణాలు వృద్ధి చెందుతాయని, అవి క్రమంగా క్యాన్సర్ కణాలుగా మారుతాయని పేర్కొన్నారు.

క్యాన్సర్‌తో పాటు.. సౌత్ కోల్‌కతాలోని ఏఎండీ క్లినిక్ నిపుణుల ప్రకారం.. వేడి వేడిగా కాఫీ లేదా టీ తాగేటప్పుడు అన్నవాహిక క్యాన్సర్‌తో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందని తేలింది. జీర్ణ సంబంధిత సమస్యలు కూడా మనిషిని ప్రభావితం చేస్తాయని వెల్లడైంది. వేడి వేడిగా కాఫీ లేదా టీ తాగడం వల్ల గ్యాస్ట్రిక్, అజీర్తి, కడుపులో మంట వంటి సమస్యలు వస్తాయని పేర్కొన్నారు.

**పరిష్కారం ఏంటి?**

ఆరోగ్య సమస్యలు వస్తాయని ఎవరూ కాఫీ, టీలు తాగకుండా ఉండలేరు. ఎందుకంటే అది మన జీవితంలో ఎంతగానో ఇమిడిపోయి ఉంటుంది కాబట్టి. అందుకే రోగాల బారిన పడకుండా ఉండేందుకు వేడి వేడిగా ఉన్నప్పుడే కాఫీ, టీలు తాగకుండా.. ఒక రెండు నిమిషాల పాటు ఉంచి వాటిని చల్లారనివ్వాలి. అనంతరం తాగితే బాగుటుందని నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్యానికి కూడా ఎలాంటి ప్రమాదం జరగదని పేర్కొంటున్నారు.






# చలికాలంలో బలమైన ఆహారం ఇదే..!

చలికాలం వచ్చేసింది. రోజు రోజుకూ చలి తీవ్రత పెరిగిపోతుంది. ఎముకలు కొరికే ఈ చలిలో ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయి. దగ్గు, జలుబు, అలసట, నీరసం, బలహీనత వంటి సమస్యలు మనిషి కుంగించేస్తాయి. దీనితో పాటు రోగ నిరోధక శక్తి తగ్గడం, వైరల్ ఇన్ఫెక్షన్స్ రావడం, పోషకాహార లోపం వల్ల ఎముకలు బలహీనంగా మారడం, కీళ్ల నొప్పులు వంటి సమస్యలు మనిషిని ఎంతగానో వేధిస్తాయి. ఎందుకంటే చలికాలంలో ఆహరం తీసుకోకపోవడంతో పాటు వ్యాధులు ప్రబలేందుకు చాలా ఆస్కారం ఉంటుంది. అందుకే ఆ వ్యాధులను ఎదుర్కొనేందుకు సరైన పోషకాలు కలిగిన ఆహరం అవసరం. ఈ చలికాలంలో ఎలాంటి రోగాలు రాకపోవడంతో పాటు ఎముకలు ధృడంగా ఉండాలంటే ఈ ఆహారాన్ని మీ డైట్‌లో జత చేసుకోవాలి. ఆ ఆహర పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

## రాగి జావ

రాగి జావతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే చాలా మంది రాగిజావను తింటూ ఉంటారు. మన పూర్వికులు సైతం ఈ రాగితో ఆహరం చేసుకొని తినేవారు అందుకే వారు సంవత్సరాల తరబడి రోగాలు లేకుండా జీవించగలుగుతున్నారు. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన ఈ రాగి జావను తినడం వల్ల.. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో యాంటీ యాక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మనిషి ఆరోగ్యంగా ఉంచడంతో పాటు ఎముకలను ధృడంగా చేస్తాయి. కీళ్ల నొప్పులను దూరం చేస్తాయి. ఎముకలను బలం చేకూర్చి, శక్తిని అందిస్తాయి. ఈ రాగితో రాగి సంగటి, రొట్టెలు కూడా చేసుకొని తినొచ్చు.

## డ్రై ఫ్రూట్స్..

చలికాలం వచ్చేసింది, ఇన్ఫెక్షన్లు సోకకుం ఇంట్లో దుప్పట్లను శుభ్రం చేయడానికి ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయి"చలికాలం వచ్చేసింది, ఇన్ఫెక్షన్లు సోకకుం ఇంట్లో దుప్పట్లను శుభ్రం చేయడానికి ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయి"

డ్రై ఫ్రూట్స్ వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం తెలిసిందే. ఇందులో శరీరానికి కావాల్సిన ప్రోటీన్, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అన్నీ రకాల డ్రై ఫ్రుట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. క్రమం తప్పకుండా ఈ డ్రై ఫ్రూట్‌స్‌ను తీసుకోవడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి.

రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. అలాగే ఎముకలు బలంగా ధృడంగా మారుతాయి. ఆర్థరైటిస్, బోలు ఎముకలు వంటి వ్యాధులను కూడా ఈ డ్రై ఫ్రూట్స్ తగ్గిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి కావాల్సిన పోషకాలను పుష్కలంగా అందజేస్తాయి.



**The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.**

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
మంగళవారం
సెప్టెంబర్-8-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 241
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4


## ఆర్.వెంకటాపూర్‌లో వాల్మీకి మహర్షి దేవాలయ ప్రతిష్టాపన

- మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు కు, రాష్ట్ర వాల్మీకి బోయ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గట్టు తిమ్మప్ప లకు ఘనంగా సన్మానం



3




సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండల పరిధిలోని తెల్లాపూర్ ఏ-బ్లాక్‌లో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ, హెచ్ఎండీఏ భూముల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారుతోంది. ఆక్రమణల చెరలో ఉన్న భూములను గుర్తించి సరిహద్దులు తేల్చేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి, మార్కింగ్‌లు సైతం పూర్తి చేసినా.. అసలు సర్వే నివేదిక మాత్రం ఇప్పటికీ వెలుగుచూడకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సర్వే ప్రక్రియ పూర్తయి ఏకంగా ఐదు నెలలు దాటుతున్నప్పటికీ హెచ్ఎండీఏ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా రూపొందించిన ఈ రిపోర్టును బయటపెట్టకుండా గోప్యంగా ఉంచడంపై స్థానిక ప్రజలు, పర్యావరణవేత్తల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రామచంద్రపురం, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)

# సర్వే చేశారు.. మార్కింగ్ చేశారు..
# నివేదిక ఎక్కడ?!

### తెల్లాపూర్‌లో కబ్జాదారులకే అండగా అధికారులు

- అయినా పట్టించుకోని అధికార యంత్రాంగం
- ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికారుల వింత వైఖరి
- అనుమానాస్పద తీరుపై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం
- సర్వే రిపోర్ట్ కావాలనే తొక్కిపెట్టారా?
- బడా నేతలు, రియల్ మాఫియా బాగోతం బయటపడుతుందనేనా?
- భారీగా ముడుపులు ముట్టాయన్న ఆరోపణలు
- సర్వే నివేదిక ఆధారంగా పక్కాగా ఫెన్సింగ్ వేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని రిపోర్టును బయటపెట్టాలని విజ్ఞప్తి

4




- రూ.కోట్ల విలువైన హెచ్ఎండీఏ భూముల సర్వే పూర్తయి ఐదు నెలలైనా రాని రిపోర్ట్
- హద్దుల మార్కింగ్‌లను యథేచ్ఛగా చెరిపేస్తున్న అక్రమార్కులు








## 420 ఎన్నికల హామీలను
# అమలు చేయాలి

- ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన
- పట్టా భూములను 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించాలి
- ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం

3



# వాగ్దానాలు 420.. అమలు మాత్రం సున్నా!

- హామీలతో గద్దెనెక్కి.. అమలులో చేతులెత్తేశారు!
- 420 హామీలు..13 డిక్లరేషన్లు.. 6 గ్యారంటీలు.. ప్రజలకు మిగిలిందేమిటి?
- ఆటో కార్మికులకు రూ.24 వేల బకాయి.. మాట తప్పిన కాంగ్రెస్..
- మాట ఇచ్చారు.. మరిచారు.. ప్రజలను మోసం చేశారు!
- మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి

2

మెదక్ , సెప్టెంబర్,07(సిరి న్యూస్) ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు పూర్తయినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటలో భాగంగా బీఆర్ఎస్ నేతలు ఆటో డ్రైవర్లు భారీ ఆటో, బైక్ ర్యాలీ నిర్వహించారు.

# వాగ్దానాలు 420..అమలు మాత్రం సున్నా!

- హామీలతో గద్దెనెక్కి.. అమలులో చేతులెత్తేశారు!
- 420 హామీలు..13 డిక్లరేషన్లు.. 6 గ్యారంటీలు.. ప్రజలకు మిగిలిందేమిటి?
- ఆటో కార్మికులకు రూ.24 వేల బకాయి.. మాట తప్పిన కాంగ్రెస్..
- మాట ఇచ్చారు.. మరిచారు.. ప్రజలను మోసం చేశారు!
- మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి



**మెదక్ , సెప్టెంబర్,07(సిరి న్యూస్)** ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు పూర్తయినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు.ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటలో భాగంగా పద్మ దేవేందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి అకిరెడ్డి. కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిల్ల ఆంజనేయులు,చౌదరి సుప్రభాత్ రావు, కౌన్సిలర్లు , బీఆర్ఎస్ శ్రేణులు, ఆటో డ్రైవర్లు భారీ ఆటో, బైక్ ర్యాలీ నిర్వహించారు. మెదక్ వ్యవసాయ మార్కెట్ కమాన్ నుంచి కలెక్టరేట్ వరకు ఆటోలతో ర్యాలీ చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. . . ఎ న్నిక ల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.12 వేల జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని మరిచిపోయిందని విమర్శించారు. నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.12 వేల జీవనభృతిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా అమలు చేయలేదని అన్నారు. దీంతో ఒక్కో ఆటో కార్మికుడికి రూ.24 వేల బకాయి పడిందని పేర్కొన్నారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. మహిళలు, నిరుద్యోగులు, ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని అన్నారు. హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని.. ప్రజలు, నిరుద్యోగులు, ఆటో కార్మికుల పక్షాన మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.రూ.12 వేల జీవనభృతి, మహిళలకు రూ.2,500 సాయం, ఆటో కార్మికులకు రూ.12 వేల ఆర్థిక సాయం సహా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మహిళా ఎమ్మెల్యేలపై దాడి అత్యంత దారుణం

- సునీతా లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషం
- రాష్ట్రంలో ఇక సామాన్య మహిళల పరిస్థితి ఏంటి?
- కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదు
- ప్రతినిధులపై భౌతిక దాడికి పాల్పడటం సిగ్గుచేటు
- సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- దౌల్తాబాద్ బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ అజమాత్ అలీ (అజ్జు)

దౌల్తాబాద్, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్): తెలంగాణలో మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు, ప్రభుత్వం వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని, చీరలు లాగి, జుట్టు పట్టి లాగిన ఘటన అమానుషమని దౌల్తాబాద్ బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ అజమాత్ అలీ (అజ్జు) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని అడ్డుకునే క్రమంలో ఆమె చీర పట్టుకుని లాగడంతో తీవ్ర అవమానానికి గురై ఆమె కన్నీటి పర్యంతమవడం రాష్ట్ర చరిత్రలోనే అత్యంత చీకటి రోజని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళా ప్రజాప్రతినిధులకే రక్షణ కరవైతే, ఇక సామాన్య మహిళల భద్రత పరిస్థితి ఏమిటని ఆయన ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మహిళల ఆత్మగౌరవంపై జరిగిన ఈ బహిరంగ దాడికి నైతిక బాధ్యత వహిస్తూ సీఎం వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని అజమాత్ అలీ డిమాండ్ చేశారు. ఇది సభలో ఉన్న కొందరికి జరిగిన అవమానం కాదని, యావత్ తెలంగాణ మహిళా లోకానికి జరిగిన ఘోరమైన అవమానమని మండిపడ్డారు. మహిళల గౌరవాన్ని, ప్రాణాలను కాపాడలేని అసమర్థ ప్రభుత్వం వెంటనే అధికారికంగా తప్పుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న కాంగ్రెస్ పాలనకు ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.







# ఆర్.వెంకటాపూర్‌లో వాల్మీకి మహర్షి దేవాలయ ప్రతిష్టాపన

▪ మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కు, రాష్ట్ర వాల్మీకి బోయ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గట్టు తిమ్మప్పలకు ఘనంగా సన్మానం.

రామాయంపేట, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి దేవాలయ ప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ శివారులో వాల్మీకి దేవాలయ నిర్మాణాన్ని చేపట్టారు. పండితుల వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వాల్మీకి బోయ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటుగా గ్రామ సర్పంచ్ వెంకుగారి ఉమా రాణి సంజీవరెడ్డి, గ్రామానికి చెందిన ప్రముఖులు దేవాలయ ప్రతిష్టకార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి బోయ కుటుంబ సభ్యులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, ఆర్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన కిషన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ అనురాధ నరేష్, రామాయంపేట మున్సిపల్ ఛైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, కోఆప్షన్ సభ్యుడు దేమే యాదగిరి, జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు సుతారి శ్రీనివాస్, నాయకులు ఎల్లం, హనుమోల్ల నరసింహులు, స్వామి, ఏసుపాల్ తో పాటు రామాయంపేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## లక్ష రూపాయల ఆర్థిక సహాయం

- ప్రజల సౌకర్యార్థం వైకుంఠ రథాన్ని అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిట్కుల మహిపాల్ రెడ్డి

**తూప్రాన్ సెప్టెంబర్ 07 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో మనోహరాబాద్ మండల కేంద్రంలో సోమవారం వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిట్కుల మహిపాల్ రెడ్డి తన తల్లి తండ్రి పేరు పైన ఏర్పాటు చేసిన చిట్కుల లక్ష్మి రాంరెడ్డి చారిట్రబుల్ ట్రస్టు ద్వారా తూప్రాన్ మున్సిపల్ పట్టణానికి చెందిన వడియారం మహేష్ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు నగదు అందించి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చినారు మనోహరాబాద్ మండల కేంద్రంలో ప్రజలకు సౌకర్యార్థం వైకుంఠ రథాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో చిట్కుల వెంకట్ రెడ్డి ఎంపీడీఓ క్రిష్ణమిర్తి ఎంపీవో శ్రీనివాస్ సెక్రటరీ సంతోష్ రెండు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# 420 ఎన్నికల హామీలను అమలు చేయాలి

- ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన
- పట్టా భూములను 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించాలి
- ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం



**గుమ్మడిదల, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా గుమ్మడిదలలో సోమవారం ఆందోళన చేపట్టారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 420 హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు, భూయజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా 22ఎ నిషేధిత జాబితాలో పట్టా భూములు ఉండడం వల్ల అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులకు, భూ యజమాన్యాలను యజమాన్యాలకు ఇబ్బంది కలిగిస్తున్న పట్టా భూములను వెంటనే 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పాలన అందించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు కోరారు. ప్రభుత్వం ప్రజా సమస్యలపై స్పందించకపోతే బీఆర్ఎస్ పార్టీ ప్రజలను కలుపుకొని తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మేడిపల్లి మురళి, సురభి కుమార్ గౌడ్, శ్రీచూర్ణం చక్రపాణి, అభిషెట్టి రాజశేఖర్, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, వేణు, హుస్సేన్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, తుపాకుల రాజు, శేఖర్ రెడ్డి, మంగయ్య, గోపాల్, వెంకటేష్, సత్తయ్య, పోచయ్య, వినోద్ గౌడ్, రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.









# సర్వే చేశారు.. మార్కింగ్ చేశారు..
# నివేదిక ఎక్కడ?!

## తెల్లాపూర్‌లో కబ్జాదారులకే అండగా అధికారులు

**రామచంద్రపురం, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండల పరిధిలోని తెల్లాపూర్ ఏబ్లాక్‌లో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ, హెచ్‌ఎండీఏ భూముల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారుతోంది. ఆక్రమణల చెరలో ఉన్న భూములను గుర్తించి సరిహద్దులు తేల్చేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి, మార్కింగ్‌లు సైతం పూర్తి చేసినా.. అసలు సర్వే నివేదిక మాత్రం ఇప్పటికీ వెలుగుచూడకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సర్వే ప్రక్రియ పూర్తయి ఏకంగా ఐదు నెలలు దాటుతున్నప్పటికీ హెచ్‌ఎండీఏ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా రూపొందించిన ఈ రిపోర్టును బయటపెట్టకుండా గోప్యంగా ఉంచడంపై స్థానిక ప్రజలు, పర్యావరణవేత్తల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఐదు నెలల గోప్యత వెనుక మర్మమేంటి?

ఐదు నెలలు గడుస్తున్నా సంయుక్త సర్వే నివేదికను ప్రజల ముందుకు తీసుకురాకపోవడానికి అసలు కారణాలేమిటన్నది మిస్టరీగా మారింది. ఈ విలువైన భూములపై కన్నేసిన కొందరు బడా రియల్టర్లు, అక్రమార్కుల నుంచి అధికారులకు భారీ ప్యాకేజీలు అందడం వల్లే నివేదికను తొక్కిపెట్టారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కాగితాలపై సర్వే జరిగినట్లు చూపించి, ఫీల్డ్ లెవల్‌లో అక్రమార్కులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న భావన స్థానికుల్లో వ్యక్తమవుతోంది. ప్రజా ఆస్తులను కాపాడాల్సిన వ్యవస్థలే ఇలా స్వార్థ శక్తులకు కొమ్ముకాయడం దారుణమని ప్రజలు విమర్శిస్తున్నారు.

### నివేదికను బహిరతం చేయాలి

హెచ్‌ఎండీఏ, రెవెన్యూ శాఖలు కలిసి నిర్వహించిన సర్వేకు సంబంధించిన సమగ్ర వివరాలను, మ్యాప్‌లను తక్షణమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమి ఎంత, ప్రైవేటు భూమి ఎంత అన్నది తేల్చి చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేస్తున్నారు. అంతేకాకుండా, అధికారులు వేసిన అధికారిక మార్కింగ్‌లను చెరిపివేసి ప్రభుత్వ ఆస్తుల ఆనవాళ్లను నాశనం చేస్తున్న వ్యక్తులపై ల్యాండ్ గ్రాబింగ్ చట్టాల కింద తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. స్థానిక యంత్రాంగం నిర్లక్ష్యం వీడనందున, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు హెచ్‌ఎండీఏ కమిషనర్ తక్షణమే ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. వెంటనే సర్వే రిపోర్టును బహిర్గతం చేయించి, అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా తెల్లాపూర్ ఏ-బ్లాక్ ప్రభుత్వ భూములకు పటిష్టమైన కంచెలు వేసి శాశ్వత రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

- రూ.కోట్ల విలువైన హెచ్‌ఎండీఏ భూముల సర్వే పూర్తయి ఐదు నెలలైనా రాని రిపోర్ట్
- హద్దుల మార్కింగ్‌లను యథేచ్ఛగా చెరిపేస్తున్న అక్రమార్కులు
- అయినా పట్టించుకోని అధికార యంత్రాంగం
- ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికారుల వింత వైఖరి
- అనుమానాస్పద తీరుపై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం
- సర్వే రిపోర్ట్ కావాలనే తొక్కిపెట్టారా?
- బడా నేతలు, రియల్ మాఫియా బాగోతం బయటపడుతుందనేనా?
- భారీగా ముడుపులు ముట్టాయన్న ఆరోపణలు
- సర్వే నివేదిక ఆధారంగా పక్కాగా ఫెన్సింగ్ వేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని రిపోర్టును బయటపెట్టాలని విజ్ఞప్తి






### మార్కింగ్‌లను చెరిపేస్తున్న అక్రమార్కులు

భూముల హద్దులు, కబ్జాల తీవ్రతను గుర్తించే క్రమంలో అధికారులు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో పలు కీలక అంశాలు వెలుగుచూసినట్లు స్థానికులు చెబుతున్నారు. సర్వే అనంతరం ప్రభుత్వ భూమి హద్దులను నిర్ధారిస్తూ పలు ప్రాంతాల్లో అధికారులు మార్కింగ్ రాళ్లు, రంగులతో గుర్తులు వేశారు. అయితే అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో, సదరు మార్కింగ్‌లను సైతం స్థానిక కబ్జాదారులు నిర్భయంగా చెరిపేస్తూ పూర్వస్థితికి తెస్తున్నారు. కళ్లముందే ప్రభుత్వ గుర్తులను తుడిచిపెడుతూ మళ్లీ ఆక్రమణలకు పాల్పడుతున్నా సంబంధిత అధికార యంత్రాంగం కనీస చర్యలు తీసుకోకపోవడం వారి నిష్క్రియాపరత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది.

### సర్వే చేసి వదిలేశారా?

ప్రభుత్వ భూములను సర్వే చేసి సరిహద్దులను గుర్తించిన అధికారులు, ఆ తర్వాత ఆ భూములను కాపాడేందుకు ఫెన్సింగ్ వేయడం గానీ, సెక్యూరిటీ బోర్డులు పెట్టడం గానీ చేయకుండా గాలికొదిలేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. మార్కింగ్ చేసిన సున్నితమైన ప్రాంతాల్లోనే మళ్లీ రాత్రికి రాత్రే మార్పులు చేర్పులు చోటుచేసుకుంటున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సర్వే రిపోర్ట్ గనుక అధికారికంగా బయటకు వస్తే ఏ సర్వే నంబర్లలో ఎంత ప్రభుత్వ భూమి ఉంది, అందులో ఎంత భాగం కబ్జాకు గురైందన్న వాస్తవాలు బట్టబయలవుతాయని, అందుకే అధికారులు కాలయాపన చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

